బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ పూర్తి : కలెక్టర్ ప్రియాంక అల



16లో..

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం, 4మే, 2024 16 పేజీలు

# పవర్ పాలిటిక్స్ బ్రోకర్లు

## బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్‌లో చేరికలు





ఖమ్మం బ్యూరో, మే3, ప్రభాతవార్త:
ఎవరైనా పార్టీ విడతావా అంటే చెప్పుతో కొడతా...! కాంగ్రెస్‌పార్టీ వాళ్లు పాల్గొన్న వేదిక మీదకు సైతం... నేను హాజరు కాను... నేను పార్టీ మారే బ్రోకర్లవలే కనిపిస్తున్నాన అంటూ వీర విధేయతను ప్రకటించుకున్న నేతలు కండువాలు మార్చి మెల్లగా జారుకుంటున్నారు. ప్రధానంగా జిల్లా కేంద్రమైన ఖమ్మంలో పునుకొల్లు నీరజతో పాటుగా మరికొంతమంది పార్టీ మారిన తీరు రాజకీయ వర్గాల్లో విస్మయాన్ని కలిగిస్తోంది. శుక్రవారం బిఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఉదయం 11గంటల సమయంలో జరిగిన కార్యక్రమంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన సభలో పునుకొల్లునీరజ పాల్గొని తాను బిఆర్ఎస్‌లో చిరస్థాయిగా ఉంటానని ప్రకటించారు. తిరిగి సాయంత్రం 4గంటల సమయంలో జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ప్రత్యక్షమై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో మూడు రంగుల జెండా కప్పుకున్నారు.

# ఉపశమనం...

- భద్రాద్రిలో భారీగా వడగండ్ల వాన
- నేలకొరిగిన చెట్లు, విద్యుత్ స్థంబాలు
- నిలిచిన విద్యుత్ సరఫరా
- ఇక్కట్లు పడిన స్థానికులు



భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :
భద్రాచలం పట్టణంలో శుక్రవారం సాయంత్రం గాలిదుమ్ము, ఉరుములు, మెరుపులతో కూడిన వడగండ్ల వర్షం పండింది. ఈ వర్షం సుమారు రెండున్నర గంటల పాటు నిరంతరాయంగా కురిసింది. వేసవికాలం కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా అత్యధిక ఉష్ణోగ్రతలు భద్రాద్రిలోనే నమోదు అవుతున్న సంగతి విధితమే. గురువారం సాయంత్రం కురిసిన వర్షంతో భద్రాచలం ప్రాంత ప్రజలు వేసవి తాపం నుంచి కొంత ఉపశమనం పొందారు.

16లో..



# ఖమ్మంలో బీఆర్ఎస్‌కు గట్టి షాక్

## 29కి చేరిన కాంగ్రెస్ బలం

ఖమ్మం బ్యూరో, మే 3, ప్రభాతవార్త:
పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఖమ్మంలో బీఆర్ఎస్‌పార్టీకి గట్టి షాక్ తగిలింది. ఆపార్టీకి చెందిన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునకొల్లునీరజ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిపోయారు. ఖమ్మంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమెతో పాటు మరో ఇద్దరు కార్పొరేటర్లు రాంపూడిసరిత, కొత్తపల్లినీరజలు పార్టీని వీడారు.

16లో..




## ఎన్నికల విధులు నిర్వర్తించే సిబ్బంది

# ఓటు హక్కు వినియోగించుకోవాలి

కొత్తగూడెం కలెక్టరేట్, మే3 – ప్రభాతవార్త:
జిల్లాకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్‌ల ర్యాండమైజేషన్ పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ప్రకటించారు. జిల్లాకు కేటాయించిన 1931 బ్యాలెట్ యూనిట్లను కొత్తగూడెం ఆర్డీవో కార్యాయలంలో రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో




# పవర్ పాలిటిక్స్ బ్రోకర్లు

(మొదటి పేజీ తరువాయి..)

ఆమె గంటల వ్యవధిలోనే రంగులు మార్చిన తీరును చూసి నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అంటూ పలువురు ఛలోక్తులు విసురుతున్నారు. ఇటీవల పార్టీ మారినా బిఆర్ఎస్‌నేతలు జిల్లా అభివృద్ధికోసమే ఖమ్మం నగర అభివృద్ధి కోసమో కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నట్లు ప్రకటిస్తున్నారు. చేరు ముందు నిమిషం వరకు కూడా మా నాయకుడు కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావే అంటూ బిఆర్ఎస్‌ను విమర్శిస్తే సహించబోమంటూ ఘాటైన వ్యాఖ్యలు చేస్తున్నారు. కేసీఆర్‌తోనే కడవరకు సాగుతామని ప్రగల్భాలు పలుకుతున్నారు. మమ్ముల్ని నమ్మండి పార్టీకి ద్రోహం చేయమంటూ విలేకరుల సమావేశాల్లో సైతం మాట్లాడుతున్నారు. మరికొందరైతే అధికారపార్టీ మంత్రులు పాల్గొన్న కార్యక్రమాల్లో సైతం పాల్గొనబోమంటూ ప్రతిజ్ఞ చేస్తున్నారు. అలాగే కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శల వర్షం కురిపిస్తున్నారు. కండువా మార్చగానే బిఆర్ఎస్ అభివృద్ధి నిరోధక పార్టీ అని, అవినీతి పరుల పార్టీ అని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తుతున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇటీవల భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కోనేరు చిన్ని,ఎడవల్లి కృష్ణ, బిఆర్ఎస్ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు కృష్ణచైతన్య ఖమ్మంలో పలువురు కార్పొరేటర్లు పార్టీ మరి ఉపన్యాసం చేశారు. పదేళ్ల బిఆర్ఎస్‌లో అధికారం అనుభవించి మున్సిపాలిటి, ఎమ్మార్వో, ఎండివో, ఆర్డీఓ, పోలీస్‌స్టేషన్‌లను అడ్డాలుగా మార్చి పైరవీలు సాగించి లక్షల రూపాయలు దండుకున్నారు. కొందరు నేతలు మరికొందరు నాయకులైతే దళితబంధు, బిసిబంధు, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇప్పిస్తామంటూ లక్షలాది రూపాయలు దోచుకున్నారు. వీళ్ల అవినీతి చిట్ట బహిర్గతం కావడంతో బిఆర్ఎస్‌లో ఇలాగే కొనసాగితే సంకెళ్లు తప్పవనే భయంతో చేరికలు సాగుతున్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బిఆర్ఎస్ నుంచి వచ్చే వాళ్లలో అవినీతి పరులను జైలుకు పంపిస్తానే కానీ తమ పార్టీలో చేర్చుకోబోమని ప్రకటించిన అధికారపార్టీ అధినాయకులు మాటమార్చి చేర్చుకోవడం సర్వత్ర విమర్శలు వెళ్లివెత్తుతున్నాయి.

# ఉపశమనం...

(మొదటి పేజీ తరువాయి..)



కానీ ఈ వర్షంగా భారీగా గాలిదుమారంతో కురవడంతో పలు చోట్ల భారీ వృక్షాలు, కరెంటు స్థంభాలు నేలకొరిగాయి. మరికొన్ని ప్రాంతాల్లో చెట్లు ప్రధాన రహదారులపై, ఎండకు కాకుండా చెట్ల కింద పార్కింగ్ చేసిన కార్లపై ఒరిగాయి. పట్టణంలోని రాజుపేట కాలనీలో తాటిచెట్టు రెండు కరెంటు ఫోల్స్‌పై పడడంతో రాజుపేటలో గంటల తరబడి విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. అదేవిధంగా కూనవరం రోడ్డులోని రోడ్డు పక్కన ఉన్నటువంటి బీసీ బాలికల వసతి గృహం వద్ద గల భారీ వృక్షం గోడపై పడిపోయింది. దీంతో గోడ కూలింది. సంఘటన సమయంలో చుట్టుపక్కల ఎవ్వరూ లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిట్లు అయ్యింది. నేలకూలిన చెట్టు విషయం తెలుసుకుని వెంటనే స్పందించిన పంచాయతీ సిబ్బంది జేసీబీ సహాయంతో నేలకు ఒరిగిన చెట్టును పక్కకు నెట్టి ముక్కలుగా చేసి తొలగించి రోడ్డుపై వెళ్లే వాహనచోదకులకు ఇబ్బంది





లేకుండా చేశారు. అదేవిధంగా సుభాష్‌నగర్ కాలనీలో భారీ వృక్షం ఒరిగి చెట్టు కింద నిలిపిన కారుపై పడింది. పలు చోట్ల కరెంటు స్థంబాలు విరిగి పడ్డాయి.

స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ సరఫరా పునఃరుద్ధరణకు చర్యలు చేపట్టగా వర్షం ఆగి ఆగి పడడంతో విద్యుత్ సరఫరాలో ఆలస్యం జరిగింది. చిన్నపిల్లలు మాత్రం వానోచ్చిందంటూ ఆహ్లాదానికి గురయ్యారు. పలువురు సోషల్ మీడియా ప్రేమికులు ఫోటోలు లేదా వీడియోలు తీసి తమ చరవాణి ద్వారా సుదూర మిత్రులతో పంచుకున్నారు.

# రోడ్డు ప్రమాదంలో గాయపడిన కాంగ్రెస్ నాయకుడి మృతి

### నివాళులర్పించిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ నాయకులు

### కన్నీటి వీడ్కోలు మధ్య అంత్యక్రియలు

**గూడూరు, మే 3, ప్రభాతవార్త**

నాలుగు మాసాల క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని గాజులగట్టు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు గోపగాని మహేందర్ (50) గురువారం రాత్రి మృతి చెందాడు. కాగా ఆయన పార్థీవ దేహాన్ని అదే రాత్రి అతని స్వగ్రామానికి తరలించారు. కాగా శుక్రవారం ఉదయం నుండే మండలానికి చెందిన వివిధ హోదాల కాంగ్రెస్‌పార్టీ నాయకులు మహేందర్ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇదిలా ఉండగా విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ కూడా గాజులగట్టు గ్రామానికి వెళ్లి మహేందర్ మృత దేహాన్ని సందర్శించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆయన కుటుంబాన్ని కాంగ్రెస్‌పార్టీ అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధైర్యం చెప్పారు. అదేరోజు సాయంత్రం గ్రామస్తులు, పార్టీ నాయకులు, బంధు మిత్రుల కన్నీటి వీడ్కోలు మధ్య మహేందర్ అంత్య



క్రియలు నిర్వహించారు. నాలుగు నెలల క్రితం గూడూరులోని నర్స ంపేట రోడ్డులో ఉన్న పెl టోల్‌బంగ్ వద్ద రోడ్డుపై ఉన్న మహేందర్‌ను వేగంగా వచ్చిన ద్విచక్రవానం ఢీకొట్టడంతో ఆయన తీవ్రంగా గాయ ుపడ్డాడు, చికిత్సకై హైదరా బా ద్‌లోని ఓ ఆసుపత్రికి తరలించగా నాలుగు మాసాలు మృత్యువుతో పోరాడి తుదిశ్వాస విడిచాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కొడుకు ఉన్నారు.

# జవహర్ నగర్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ మృతి

### సంతాపం వ్యక్తం చేసిన మాజీ సర్పంచ్ రమా రమేశ్

**వెంకటాపూర్, మే 3, ప్రభాతవార్త :**

వెంకటాపూర్ మండలంలోని జవహర్ నగర్ మాజీ సర్పంచ్ చాతరాజు శ్రీనివాస్ (58) అనా రోగ్యంతో గురువారం సాయం త్రం హైదరాబాద్‌లోని ఓ ఆస ుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మంచి వ్యక్తిత్వం కలిగిన శ్రీనివాస్ సర్పంచ్‌గా గ్రావ ాభి వృద్ధికి ఎంతగానో సేవ చేశాడు. ఆయన మృతితో ఆ గ్రామంలో విషాద చాయలు నెలకొన్నాయి. ఆయన మృతి పట్ల గ్రామ మాజీ సర్పంచ్ శనిగరపు రమా రమేశ్ లు తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు.

# వడదెబ్బతో వృద్ధుడు మృతి

**ప్రభాతవార్త కన్నాయిగూడెం**

మండలంలోని బుట్టాయిగూడెం గ్రామనికి చెందినా సునార్కని అంకులు(70) అనే వృద్ధుడు తివ్ర ఎండలతో వడదెబ్బకు గురై మృతి చెందినారు. కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గురువారం ఎండ తివ్రత ఎక్కువగా ఉండటంతో సృహకొల్పోయి ప్రాణలు విడిచారని తెలిపారు.

# ఖమ్మంలో బీఆర్ఎస్‌కు గట్టి షాక్

(మొదటి పేజీ తరువాయి..)

గత ఆసెంబ్లీ ఎన్నికల ముందు నుంచి ఖమ్మంలో బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడం ప్రారంభమైంది. 2021 మే నెలలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం ఖమ్మంలో 60 డివిజన్లు ఉండగా కాంగ్రెస్ కేవలం పది డివిజన్లలోనే గెలిచింది. అటు తర్వాత ముగ్గురు కార్పొరేటర్లు కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ చేరడంతో ఆ పార్టీ బలం ఏడుకు తగ్గిపోయింది. కాంగ్రెస్ అధికారంలోకి చేపట్టిన తర్వాత మంత్రి తుమ్మల నాయకత్వంలో 22 మంది కార్పొరేటర్లు బారసాను వీడారు. ప్రస్తుతం కాంగ్రెస్ బలం 29కి చేరింది. మరికొంతమంది కార్పొరేటర్లు కూడా ఒకటి రెండు రోజుల్లో బీఆర్ఎస్‌ను వీడే అవకాశం ఉన్నట్లు ప్రచారం సాగుతుంది.

# ఎమ్మెల్యే తండ్రి కోరం పుల్లయ్య పాడే మోసిన మేకల మల్లిబాబు యాదవ్





**కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:**

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య మృతి చెందటంతో శుక్రవారం టేకులపల్లి మండలం కోయగూడెంలో అంత్యక్రియలు నిర్వహించారు. అంత్యక్రియల్లో కామేపల్లి మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని పాడేను మోసారు. తొలుత పుల్లయ్య మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్యతో పాటు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పుల్లయ్య మృతి తీరని లోటని పేర్కొన్నారు.

# కుక్కల దాడిలో గొర్రెలు మృతి

**బచ్చన్నపేట, మే 3 ప్రభాతవార్త :**

మండలకేంద్రంలోని బచ్చన్నపేటలో జరిగిన కుక్కల దాడిలో గొర్రెలు మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. వివరాలు ఈవిధంగా ఉన్నాయి. బచ్చన్నపేటకు చెందిన తుప్పతి మల్లేశం రోజుమాదిరిగానే దొడ్డిలో గొర్రెలను ఉంచగా కుక్కలు దాడిచేశాయి. ఈసంఘటనలో 19గొర్రెలు చనిపోగా పది గొర్రెలు తీవ్రంగా గాయపడ్డాయి. దొడ్డిలో 120గొర్రెలు ఉండగా మిగిలినవి పారిపోయాయి. చనిపోయిన వాటి విలువ సుమారు రెండులక్షల వరకు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరుతున్నాడు.



# ఎమ్మెల్యే తండ్రి పుల్లయ్యకు పలువురు నివాళులు

*ఇల్లెందు టౌన్(టేకులపల్లి), ప్రభాతవార్త:* ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య భౌతికకాయానికి పలువురు కాంగ్రెస్ ముఖ్యనేతలతో పాటు నాయకులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులు భారీగా టేకులపల్లి మండలం కోయగూడెంకు తరలివచ్చి ఘనంగా నివాళులు అర్పించారు.





తెలంగాణ కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, యువజన నాయకులు చరణ్‌రెడ్డి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా డిసిసి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్య, ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావుతోపాటు పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే కోరం కనకయ్యను పరామర్శించారు. కాంగ్రెస్ పార్టీతో పాటు ఎన్డీ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే గుమ్మడ నర్సయ్య, తేదేపా పట్టణ అధ్యక్షుడు ముద్రగడ వంశీ, సిపిఎం నాయకులు అబ్దుల్ నభి తదితర నాయకులు భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులు అర్పించారు.

**ఎంపీ కవిత, మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ నివాళులు**

కోరం పుల్లయ్య మృతి విషయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే బాణోత్ హరిప్రియ, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మెన్, భారాస వ్యవస్థాపక జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్ ఎమ్మెల్యే స్వగ్రామం టేకులపల్లి మండలం కోయగూడెంలోని ఎమ్మెల్యే స్వగృహంలో భౌతిక



కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదే విధంగా ఇల్లెందు మున్సిపల్ పలువురు కౌన్సిలర్లు మృతదేహానికి నివాలులు అర్పించారు.

# వడదెబ్బతో ఫెర్టిలైజర్స్ వ్యాపారి మృతి

*ఇల్లెందు, ప్రభాతవార్త:* వడదెబ్బతో ఇల్లెందు పట్టణానికి చెందిన ఫెర్టిలైజర్స్ వ్యాపారి కాటేపల్లి శ్రీనివాస్(49) శుక్రవారం ఉదయం మృతి చెందాడు. ఇటీవల కొద్దిరోజులుగా వ్యాపార నిమిత్తం చుట్టపక్కల గ్రామాలలో రైతులను కలుస్తూ వచ్చినట్లు సమాచారం. దీంతో గురువారం ఉదయం సమయంలో ఆరోగ్యం సహకరించకపోవడంతో పట్టణంలోని ఓ ప్రయివేటు వైద్యశాలలో చికిత్స చేయించుకున్నాడు. కానీ గురువారం అర్ధరాత్రి సమయంలో ఆరోగ్యం పూర్తిగా క్షీణించడంతో వెంటనే ఖమ్మంలోని వైద్యశాలకు తరలించారు. వైద్యశాలలో వైద్యం అందిస్తుండగానే హఠాత్తుగా





మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఎండల ప్రభావం తీవ్రంగా ఉన్న నేపథ్యంలో ఎండదెబ్బతగలం వల్లే శ్రీనివాస్‌రావు కుటుంబ సభ్యులు రోధిస్తూ వాపోతున్నారు. విషయం తెలుసుకున్న భారాస ఎంపి మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే భాణోత్ హరిప్రియ, భారాస వ్యవస్థాపక అధ్యక్షుడు దిండిగాల రాజేందర్, పలువురు కౌన్సిలర్లు మృతుడి భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. అనంతరం మృతుడి భార్యను ఓదార్చి ధైర్యం చెప్పారు. ప్రజలు వేసవి దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని గతంలో ఎన్నడూ లేనివిదంగా అత్యధిక ఉష్ణోగ్రతలు దాటుతున్నాయని, ఎండలకు తోడు వడగాల్పులతో ఆరోగ్యంగా ఉన్నవారు సైతం ప్రాణాలను సైతం కోల్పేయో దుస్తితి నెలకొందని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వడదెబ్బతో మశ్రీనివాస్ మృతిచెందిన విషయాన్ని తెలుసుకుని తహసిల్దార్ రవికుమార్, సిబ్బంది మృతదేహానికి పంచనామా నిర్వహించారు.

# బైరవునిపల్లిలో చేపల వేట వివాదం

## -మృత్యువాత పడిన చేపలు, భారీగా సొసైటీకి నష్టం

*నేలకొండపల్లి, మే 3 ప్రభాతవార్త:* బైరవునిపల్లి గ్రామం నందు గల చెరువులో చేపల వేట విషయమై సంభందిత ఫిషరీస్‌శాఖ అధికారి చేపట్టిన ఏకపక్ష నిర్ణయం వలన చేపలు మృత్యువాత పడ్డాయి. చెరువులో చేపల వేట సాగించే విషయమై మత్స్య పారిశ్రామిక సొసైటీకి చెందిన సభ్యులలోని రెండు వర్గాల మధ్య నెలకొన్న వివాదంను తనకు అనుకూలంగా మార్చుకున్న సదరు ఫిషరీస్ అధికారి ఏకపక్ష నిర్ణయం వలన చేపల వేట జాప్యం జరిగిందని కొందరు సొసైటీ సభ్యులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు రోజురోజుకు పెరుగుతున్న తీవ్ర ఎండవేడిమి వలన చెరువులో నీరు తగ్గి శుక్రవారం చేపలు మృత్యువాత పడి నీటి పై



తేలియాడుతున్నాయి. దీని వలన మత్స్య సొసైటీకి భారీగా నష్టం వాటిల్లిందని ఆసొసైటీ సభ్యులు చెబుతున్నారు. మత్స్య సొసైటీకి చెందిన పాత సభ్యులే చేపల వేట సాగించాలని, కొత్త సభ్యులు చేపల వేట సాగించవద్దని, చేపల విక్రయం వలన వచ్చిన ఆదాయంను తన అకౌంట్‌లో జమ చేసి వివాదం పరిష్కారం తరువాత సభ్యులకు నగదు పంపిణీ చేస్తానని సదరు అధికారి చెబుతున్నాడని, ఇదెక్కడి న్యాయమని ఆసొసైటీ సభ్యులు కొందరు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఈ విషయమై సదరు ఫిషరీస్ అధికారి పై కొందరు సభ్యులు జిల్లా కలక్టర్‌కు ఫిర్యాదు చేసారు.

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

*ములకలపల్లి, మే 3 ప్రభాతవార్త :* ములకలపల్లి మండల వాసి చికిత్స పొందుతూ కడపలో మృతిచెందిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. మార్చి 31న ములకలపల్లి మండలం కొత్త గంగారం గ్రామానికి చెందిన పెనుబల్లి సాగర్, జగన్నాధపురం గ్రామానికి చెందిన ఈసం లక్ష్మణ్‌లు కడప జిల్లా పులివెందులో కరెంటు



స్తంభాల వైరింగ్ పనినిమిత్తం వెళ్లారు. అయితే అక్కడ నూతనపల్లి సబ్‌స్టేషన్ నిర్మాణ పనులు చేస్తున్న సమయంలో ఇద్దరూ కరెంటుషాక్‌కు గురయ్యారు. పెనుబల్లి సాగర్ అదేరోజు మృతి చెందగా ఈసం లక్ష్మణ్(20) కడప ప్రభుత్వాసుపత్రిలో చికి త్స పొందుతున్నాడు. శుక్రవారం పరిస్థితి విషమించడంతో మృతిచెందినట్లుతెలిసింది. లక్ష్మణ్‌కు తల్లిదండ్రులు కూడా లేరు.

# నేరాలు-దారుణాలు

## పిడుగుపడి వ్యక్తి మృతి

*ములకలపల్లి, మే 3 ప్రభాతవార్త :*



పిడుగుపడి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని సీతారామప్రాజెక్టు కాలువ ఒడ్డు సమీపంలో శుక్రవారం సాయంత్రం చోటుచేసుకుంది. దీనికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం...మండల పరిధిలోని పూసుగూడెం పంచాయతీ ఒడ్డు రామవరం గ్రామానికి చెందిన బోడ శివరామ్(40) ధాన్యం ఆరబోసుకు నేందుకు సీతారామప్రాజెక్టు కాలువ వద్దుకు వెళ్లాడు. తోటి రైతులతో కలిసి ధాన్యం ఆరబోసుకుంటుండగా సాయంత్రం ఒక్కసారిగా ఉరుములు, మెరుపులతో కూడిన పిడుగు పడింది. బోడ శివరామ్‌పైనే పిడుగుపడటంతో అక్కడికక్కడే మృతిచెందాడు. శివరామ్ పక్కనే సుమారు 10 మంది రైతులు ఉండటంతో వారంతా సొమ్మసిల్లిపోవడంతో కొద్దిసేపటికి వారంతా కోలుకున్నారు. మరో రైతు గుగులోతు శ్రీను అపస్మారక స్థితికి వెళ్లడంతో తోటి రైతులు పాల్వంచ ఆసుపత్రికి తరలించారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.

## నీటితొట్టిలో పడి మూడేళ్ళ బాలుడు మృతి

*పెనుబల్లి, మే 3, ప్రభాతవార్త*



పెనుబల్లి మండలం అడవిమల్లేల గ్రామంలో శుక్రవారం విషాదం అలుముకుంది. గ్రామానికి చెందిన ధర్మసోత్ కిరణ్, పద్మల కుమారుడు నిఖిల్ సాయి (3) ఆడుకుంటూ ఇంటి ముందుగల వరలతో నిర్మించిన నీటి తొట్టిలో పడి మృతిచెందాడు. మూడేళ్ళ నిఖిల్‌సాయి మృతిచెందడం పట్ల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కన్నీరు మున్నీరుగా విలపించడం పలువురిని కంటతడిపెట్టించింది. అల్లారు ముద్దుగా పెంచిన నిఖిల్‌సాయి ఆడుకుంటూ నీటి తొట్టిలో పడి చనిపోయిన సంఘటన హృదయ విదారకరంగా మారింది.

## హత్యకేసులో వ్యక్తికి జీవితఖైదు

*కొత్తగూడెం లీగల్, మే 3 - ప్రభాతవార్త:* హత్య కేసులో వ్యక్తికి జీవితఖైదు విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ తీర్పు చెప్పారు. కేసు వివరాలిలా ఉన్నాయి.. పాల్వంచ మండలం మసీదు గుట్ట ప్రాంతానికి చెందిన దేవళ్ల జ్యోతి తన కూతురు లావణ్యను పాల్వంచ ఇందిరానగర్‌కు చెందిన భూక్యా విజయ్ ప్రేమించి వివాహం చేసుకున్నాడు. వారికి ఒక పాప ప్రియాని ఉంది. ఈ మధ్యకాలంలో తన కూతురు, అల్లుడి మధ్య తరచూ గొడవలు జరిగేవని, అనుమానంతో వేదించడం, చంపుతానని బెదిరించడంతో తన కూతురు గాంధీనగర్‌లో కిరాయికి ఉంటోందన్నారు. కొన్ని రోజుల క్రితం అడ్రస్ తెలుసుకొని విజయ్ గాంధీనగర్‌కు వచ్చి గొడవచేసి తమ బిడ్డ ప్రియాని తీసుకొని వెళ్లిపోయాడు. ఎన్నిసార్లు అడిగినా పాపను ఇవ్వలేదు. 2019 జూలై 8వ తేదీన ఉదయం నా కూతురికి ఫక్షన్ చేసి పాల్వంచ బస్టాండ్‌కు వస్తే పాపను ఇస్తానని చెప్పడంతో లావణ్య వెళ్లిందని, అదేరోజు మూడు గంటలకు వచ్చి నా కూతురు లావణ్యను తన భర్త తీసుకొని వెళ్లాడని, ఆ తర్వాత సాయంత్రం 6 గంటలకు ఫోన్ చేయగా తన సెల్ స్విచ్చాఫ్ అని రావడంతో అనుమానం వచ్చి ఇందిరానగర్‌లోని వారి ఇంటికి వెళ్లి చూడగా మంచంపై తన కూతురు చనిపోయి ఉందని అన్నారు. పథకం ప్రకారమే విజయ్ తన బిడ్డను హత్య చేశాడని తల్లి పాల్వంచ పోలీసులకు ఫిర్యాదు చేసింది. కోర్టులో 11 మంది సాక్షుల విచారణ అనంతరం భూక్యా విజయ్‌పై నేరం రుజువు కావడంతో ఐపీసీ 498ఏ ప్రకారం మూడు సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.వెయ్యి జరిమానా, 302 ప్రకారం జీవిత ఖైదు, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోసాని రాధాకృష్ణమూర్తి ప్రాసిక్యూషన్ నిర్వహించగా కోర్టు డ్యూటీ ఆఫీసర్ పీసీ గంగావత్ భాస్కర్, లైజన్ ఆఫీసర్ వీరబాబులు సహకరించారు.




# ఆదివాసీల ఆరోగ్య బాధ్యత సామాజిక ఆరోగ్య కార్యకర్తలదే

## -ఐటిడిఏ పీవో ప్రతీక్‌జైన్

*భద్రాచలం, ప్రభాతవార్త :*



మారుమూల ప్రాంతంలో నివసిస్తున్న వలస ఆదివాసీ గిరిజనుల ఆరోగ్య స్థితిగతులను గుర్తించి వారికి తాత్కాలిక వైద్య పరీక్షలు జరిపి వారు ఆరోగ్యంగా ఉండలా చూసుకోవాల్సిన బాధ్యత సంబంధిత సామాజిక ఆరోగ్య కార్యకర్తలదేనని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం ఐటిడిఏలోని వైటీసీలో సామాజిక ఆరోగ్య కార్యకర్తల శిక్షణ శిభిరం ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని శిక్షణ తీసుకున్న ఆరోగ్య కార్యకర్తలకు పలు సూచనలు చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ .. మారుమూల ఆదివాసీ గిరిజన గ్రామాలలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎం, ఆశావర్కర్‌లు వెళ్ళలేని గ్రామాలలో అక్కడ నివసిస్తున్న గిరిజనులకు ఆరోగ్యపరంగా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడానికి ఆ గ్రామంలో చదువుకున్న యువతీ, యువకులను గుర్తించి వైద్యశాఖ తరుపున ప్రత్యేక శిక్షణ ఇప్పించడం జరిగిందని ఆయన అన్నారు. శిక్షణ తీసుకున్న యువతీ, యువకులు ఆ గ్రామంలోని గిరిజన కుటుంబాలకు ముఖ్యంగా తల్లిపిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, గర్భిణీ స్త్రీలకు సమయానుకూలంగా మూడు నెలలు, ఐదు నెలలకు, ఏడు నెలలకు, 9 నెలలకు తప్పనిసరిగా చెకప్ చేస్తూ ఉండాలని అలాగే రక్తహీనతతో బాధపడుతున్న చిన్నారులను గుర్తించి వారికి పౌష్టికారమైన ఆహారం తీసుకునేలా తల్లులకు వివరించాలని, గ్రామంలోని పెద్దలకు తప్పనిసరిగా బీపీ, షుగర్, మలేరియా, డయేరియా వంటి చెకప్‌లు చేస్తూ ఉండాలని, హైరిస్కు ఉన్న గర్భిణీల పట్ల శ్రద్ధ తీసుకుని వారిని గుర్తించి వారికి దగ్గరలో ఉన్న ఆసుపత్రికి తీసుకెళ్ళి వైద్య పరీక్షలు చేయించాలని, అలాగే డెలివరీకి సిద్ధంగా ఉన్న గర్భిణీలకు నొప్పులు రాగానే 108కు ఫోన్ చేసి ఏరియా ఆసుపత్రికి గాని, దగ్గరలో ఉన్న పీహెచ్‌సీకు గాని తీసుకుని తల్లి బిడ్డ క్షేమంగా ఉండేలా నార్మల్ డెలివరీ చేయించాలని, ప్రతి రోజు గ్రామంలో తిరుగుతూ గ్రామంలోని గిరిజనులకు ఆరోగ్య సూత్రాలు చెప్పుకుంటూ అవగాహన కల్పించాలని, ఆశా వర్కర్‌లతో సమన్వయంతో ఉండి పనులు చేయాలని, నవజాత శిశువును గుర్తించి మంచిగా లేకపోతే పీహెచ్‌సీకు తీసుకుని వారికి వైద్య పరీక్షలు చేయించి పౌష్టికరమైన ఆహారం అందేలా చూడాలని అన్నారు. అలాగే గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక ఆరోగ్య సూత్రాలు చెప్పుకుంటూ కుటుంబ నియంత్రణ పాటించేలా సలహాలు ఇవ్వాలని, చిన్నపిల్లలకు న్యూట్రిషన్ గర్భిణీలకు బాలామృతం తినిపించాలని అన్నారు. శిక్షణ తీసుకున్న సామాజిక ఆరోగ్య కార్యకర్తలు మీ గ్రామంలో వైద్యం పరంగా ఏమైనా అనుమానాలు వస్తే దగ్గరలో ఉన్న వైద్య సిబ్బందిని సంప్రదించి సందేహాన్ని నివృత్తి చేసుకోవాలని తెలుపుతూ, గర్భిణీ స్త్రీలు నవజాత శిశువుల పట్ల ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలన్నారు. అనంతరం శిక్షణ తీసుకుని సామాజిక ఆరోగ్య కార్యకర్తలకు మెడికల్ కిట్లు అందించడం జరిగిందని, 104 మంది యువతీ, యువకులకు శిక్షణ ఇప్పించామని డీఎం అండ్ హెచ్‌వో శిరీషకు పీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడీఎం హెచ్‌వో భాస్కర్, డా.సుకృత, హెచ్‌ఈవో దుర్గయ్య, స్వచ్ఛంద సంస్థ సభ్యులు నరేందర్, సామాజిక ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రామయ్య సేవలో హర్యానా గవర్నర్ పర్సనల్ సెక్రటరి

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని శుక్రవారం హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ పర్సనల్ సెక్రటరి ఆర్.మహేష్ దర్శించుకున్నారు. భద్రాచలం చేరుకున్న ఈయనకు పట్టణ సీఐ వై.సంజీవరావు, ఎస్సై విజయలక్ష్మిలు మర్యాదపూర్వకంగా కలిసి సాదర స్వాగతం పలికారు. దేవస్థానం ఆవరణం వద్దకు చేరుకున్న మహేష్‌కు దేవస్థాన పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా దేవస్థాన మర్యాదలతో స్వాగతం పలికారు. ముందుగా బలిపీఠం దర్శించుకుని శ్రీస్వామి వారి అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించారు. ఈ సందర్భంగా అర్చకస్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి క్షేత్రమహత్యాన్ని వివరించారు. అంతరాలయంలో శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణంలోని శ్రీలక్ష్మీతాయారమ్మ వారి సన్నిధిలో వేదపండితులు వేదాశీర్వచనం అందజేశారు. పర్యవేక్షకుడు లింగాల సాయిబాబా స్వామి వారి పట్టువస్త్రాలు, కళ్యాణ తలంబ్రాలు, శ్రీస్వామి మెమోంటో, మహాలడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

## రక్తదానం చేసిన వైద్యుడు డా.ఎం.గురుతేజ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని ఎంఐఎంఎస్ హాస్పిటల్‌లో (ఆర్థోపెడిక్) ఎముకల వైద్య నిపుణులుగా విధులు నిర్వహిస్తున్న డా.ఎం.గురుతేజ రక్తదానం చేసి మానవత్వాన్ని చాటుకున్నారు. తన కూతురు యం.సాయిదియాన్షి పుట్టినరోజును సందర్భంగా స్థానిక రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంకు నందు స్వచ్ఛందంగా ఓ పాజిటివ్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా గురుతేజ మాట్లాడుతూ .. తన కుమార్తె జన్మదిన సందర్భంగా రక్తదాన చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. వేసవి తీవ్రత ఎక్కువగా ఉండడంతో బ్లడ్ దొరకక చాలా మంది ఇబ్బంది పడుతున్నారని, యువత విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు.

## భద్రాద్రి జిల్లా స్థాయిలో ఎంసెట్ మోడల్ పరీక్ష

*సారపాక, ప్రభాతవార్త :*



గత రెండు సంవత్సరాలుగా ఎంసెట్‌లో రాష్ట్ర స్థాయి ర్యాంకులతో టాప్‌టెన్ కాలేజీల్లో సీట్లు సాధిస్తున్న సారపాక బ్రిలియంట్ కళాశాల ఆధ్వర్యంలో మే నుంచి జరగబోయే ఎంసెట్ పరీక్ష వ్రాయబోయే విద్యార్థిని, విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించుటకు మోడల్ పరీక్షను భద్రాద్రి జిల్లా స్థాయిలో ఈ నెల 05వ తేదీన ఆదివారం ఉదయం 9 గంటలకు బ్రిలియంట్ కళాశాల సారపాక నందు నిర్వహించనున్నట్లు కళాశాల చైర్మన్ బీఎస్ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని ఎంసెట్‌కు అప్లై చేసి మే 7 నుంచి పరీక్ష రాయదలచిన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని బీఆర్ఎస్ సూచించారు. ఈ మోడల్ పరీక్ష వ్రాయు విద్యార్థులకు ఒక ముందుగానే తమ పేర్లను నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాలను బ్రిలియంట్ జూనియర్ కళాశాల నందు, లేదా ఫోన్‌నెంబర్ 9866283566. 9705137128లను సంప్రదించాలని తెలియజేశారు.

## వైభవోపేతంగా రామయ్య కళ్యాణం

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నదీ తీరం నుండి తీర్థపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగిసింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## దివ్యాంగులు, వయో వృద్ధులకు హోం ఓటింగ్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని దివ్యాంగులు, వయో వృద్ధులకు శుక్రవారం హోం ఓటింగ్‌ను అధికారులు నిర్వహించారు. మండల పరిధిలోని 17 మంది హోం ఓటింగ్‌లకు ధరఖాస్తు చేసుకోగా .. వారి వద్దకు వెళ్ళి అధికారులు ఓటింగ్ నిర్వహించారు. 10 మంది 85 సంవత్సరాలు నిండిన వయో వృద్ధులు, ఏడుగురు దివ్యాంగులు హోం ఓటింగ్‌లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో చర్ల డిప్యూటీ తహసిల్దార్ భరణిబాబు, దుమ్ముగూడెం ఎంపీవో ముత్యాలరావు, ఏవో నవీన్, మండల గిర్దావర్ లక్ష్మయ్య, జూనియర్ అసిస్టెంట్ బీ.చంద్రశేఖర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అధిక ధర ముద్రించిన ఔషధ కంపెనీపై కేసు నమోదు

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని ఓ మెడికల్ ఏజెన్సీలో తనిఖీల్లో భాగంగా గుర్తించిన ఒక యాంటీ -ఫంగల్ మందు అయిన గ్రిసోవెల్ -ఎఫ్‌పీ 250 (గ్రిసియోఫల్విన్) టాబ్లెట్లపై రూ.80 ముద్రించడంపై డ్రగ్గ ప్రైస్ కంట్రోల్ ఆర్డర్ -2013 (ఔషధ ధరల నియంత్రణ చట్టం -2013) కింద అట్టి మందు తయారీదారుడు అయిన ఎం/ఎస్ అల్వెంటో ఫార్మా లిమిటెడ్, హిమాచల్‌ప్రదేశ్ కంపెనీపై కేసు నమోదు చేశారు. ఈ ఔషధంపై ఔషధ ధరల నియంత్రణ చట్టం 2013 ప్రకారం కేవలం రూ.19.83 మాత్రమే ముద్రించాల్సి ఉంది. ఈ తనిఖీల్లో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఔషధ నియంత్రణ పరిపాలన సహాయ సంచాలకులు జీ.ప్రసాద్, సీ.హెచ్.సంపత్‌కుమార్, జిల్లా ఔషధ తనిఖీ అధికారులు, పాల్గొన్నారు.

## పర్ణశాలను సందర్శించిన ఎన్నికల అబ్జర్వర్ చరణ్‌సింగ్

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ము గూడెం మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలను పంజాబ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి ఎన్నికల అబ్జర్వర్ చరణ్‌సింగ్ ఐపీఎస్ శుక్రవారం సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సీతమ్మవారి నారచీరల ప్రదేశం, పంచవటి కుటీరాన్ని తిలకించారు. పర్ణశాల ప్రాశస్త్యాన్ని దేవాలయ సిబ్బంది ఆయనకు వివరించారు. ఆయన వెంట దుమ్ముగూడెం పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం




*బోనకల్, మే 03 ప్రభాతవార్త*

ఇండియన్ రెడ్‌క్రాస్ సంస్థ, ఖమ్మం బ్రాంచి ఆధ్వర్యంలో చొప్పకట్లపాలెంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఖమ్మం బ్రాంచి చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వహించారు. గ్రామంలో 60 సంవత్సరాలు పైబడిన స్త్రీ,పురుషులకు నర్సు సింధుప్రియతో కూడిన వైద్య బృందం వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. 80 మందికి అవసరమైన మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సంస్థ వైస్ చైర్మన్ ఆర్.రవీందర్‌రావు, కార్యదర్శిగుదిమళ్ల సూర్యప్రకాశరావు, రాష్ట్ర మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు సాదినేని జనార్ధన్‌రావు, ఎన్.శ్రీనివాసరావు, జాన్ పుల్లయ్య, నాగుల్ మీరా, రెడ్‌క్రాస్‌యూత్ వాలంటీర్లు, జిల్లా మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ సహాయ సహకారాలు అందించారు.

## సిపిఐ నాయకురాలు భద్రమ్మ మృతి

*బోనకల్, ప్రభాతవార్త*



వంండాలంలోని రాయన్నపేట గ్రామానికి చెందిన సిపిఐ మండల మాజీ కార్యదర్శి, విజయ డైయిరీ ఖమ్మం మాజీ చైర్మన్ బొమ్మినేని హనుమంతరావు మాతృమూర్తి సిపిఐ సీనియర్ నాయకురాలు బొమ్మినేని భద్రమ్మ (88) గురువారం రాత్రి మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా యంగల ఆనందరావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో నిబద్దత కలిగిన నాయకురాలిగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ నిర్మించిన ప్రతి పోరాటంలో ఆమె పాత్ర కీలకమైందని కొనియాడారు. ఆమెకు కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. నివాళ్లర్పించిన వారిలో టిపిసిసి మెంబర్ పైడిపల్లి కిశోర్ కుమార్, సిపిఐ మండల కార్య దర్శి యంగల ఆనందరావు, సిఎసిఎస్ అధ్యక్షులు కర్నాటి రాంకోటేశ్వ రరావు, సిపిఐ జిల్లా సమితి సభ్యులు తూము రోషన్ కుమార్, సిపిఐ గ్రామశాఖ కార్యదర్శి ఏలూరి పూర్ణచందర్‌రావు, సిపిఐ మహిళ నాయక ురాలు మరీదు ఈశ్వరమ్మ, సిపిఐ మండల నాయకులు బొమ్మినేని నాగేశ్వ రరావు, తోటపల్లి ఆనందరావు, చావా హనుమంతు, ప్రసాద్ ఉన్నారు.

## బిజెపిని ఓడించడం ద్వారానే రాజ్యాంగ పరిరక్షణ



*బోనకల్, మే 03 ప్రభాతవార్త*

మతోన్మాద బిజెపిని ఓడించడం ద్వారానే రాజ్యాంగాన్ని కాపాడుకోగలు తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు అన్నారు. ఇండియా కూటమి ఖమ్మం పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి రామ సహాయం రఘురామరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ స్థానిక సిపిఎం కార్యాలయంలో కాంగ్రెస్, సిపిఎం, సిపిఐ మండల స్థాయి ముఖ్య నాయకుల సమన్వయ సమావేశం శుక్రవారం జరిగింది. పొన్నం మాట్లాడుతూ కార్యకర్తలఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి రఘురామరెడ్డి విజయం కోసం ఇండియా కూటమిలోనే అన్ని రాజకీయ పక్షాలు శక్తివంచన లేకుండా కృషి చేసి గెలిపించాలన్నారు. బిజెపి కేంద్రంలో అధికారంలోకివస్తే దేశం సర్వనాశనమవు తుందన్నారు. ఈ సమావేశలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గాలి దుర్గా రావు, మోదుగు సుధీర్‌బాబు యంగల ఆనందరావు , చింతలచెర్వు కోటేశ్వరరావు, దొండపాటి నాగేశ్వరరావు, కిలారు సురేష్, ఏడునూతల లక్ష్మణ్‌రావు, గుగులోత్ పంతు, కొంగల గోపి, నిమ్మల రామారావు, జొన్నలగడ్డ సునీత, గుడ్డూరి ఉమ, బండి శ్రీనివాసరావు, గుగులోత్ నరేష్, కొమ్మినేని నాగేశ్వరావు, జక్కుల రామా రావు, మాతంగి శ్రీనివాస రావు, పైడిపల్లి కిశోర్‌కుమార్, కర్నాటి రామకోటేశ్వరరావు, ప్రేమ్ కుమార్, నాగేశ్వరరావు, నర్సయ్య శాస్త్రి, షాజహాన్, నల్లమోతు సత్యనారాయణ, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## ఎంపీ రేణుకాచౌదరిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



*మధిరరూరల్, మే 3, ప్రభాతవార్త:*

కేంద్ర మాజీమంత్రి, రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుకాచౌదరిని శుక్రవారం హైదరాబాద్‌లో మండల కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేణుకాచౌదరి మాట్లాడుతూ ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని కొత్తగూడెం నియోజకవర్గంలో శనివారం జరుగనున్న సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని సూచించారు. పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రేణుకాచౌదరిని కలిసిన వారిలో కాంగ్రెస్ నాయకులు జవ్వాజి ఆనందరావు, కర్లపూడి అప్పారావు, ఆవుల గురుబ్రహ్మం, జల్లేపల్లి ప్రసాద్, రావూట్ల పుల్లాచారి ఉన్నారు.

## బీజేపీ బహిరంగ సభను జయప్రదం చేయండి



*మధిరరూరల్, మే 3, ప్రభాతవార్త:*

ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోదరావు విజయాన్ని కాంక్షిస్తూ శనివారం మధిరలో జరుగనున్న బహిరంగ సభను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ పిలుపునిచ్చారు. శుక్రవారం మధిరలోని భారత్ పెట్రోల్ బంకు సమీపంలో బహిరంగ సభ ఏర్పాట్లను నాయకులతో కలిసి ఆయన పరిశీలించారు. మాట్లాడుతూ బహిరంగ సభలో మధిర నియోజకవర్గం నుంచి నాయకులు, కార్యకర్తలు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, అసెంబ్లీ ప్రభారీ విష్ణువర్ధన్‌రెడ్డి, తాండ్ర వినీత్‌రావు, చిలివేరు సాంబశివరావు, పాపట్ల రమేష్, గుండా చంద్రశేఖర్‌రెడ్డి, మర్సకట్ల స్వర్ణాకర్, ఎంఆర్పీఎస్ జిల్లా నాయకుడు సునీల్, ప్రభాకర్, గరిడేపల్లి వేణు, కుక్కల రాము, మహేష్, సాయిరాం పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి




*కాళేశ్వరం, మే 3, ప్రభాతవార్త*

మహాదేవపూర్ మండలం కాళేశ్వరం 13న జరుగుతున్న లోక్ సభ ఎన్నికల దృష్ట్యా ప్రజలు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకునేలా, వారిలో విశ్వాసాన్ని పెంపొందించే చర్యలో భాగంగా శుక్రవారం సాయంత్రం మహాదేవపూర్ సిఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ సీఆర్పీఎఫ్ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు స్థానిక శ్రీపాద విగ్రహం దగ్గర నుండి పురవీధులగుండా కవాత్ నిర్వహించారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మహాదేవపూర్ సిఐ రాజేశ్వరరావు, కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ అన్నారు. ఇప్పుడు జరగబోయే ఎన్నికల నేపద్యంలో గొడవలు, ఘర్షణలకు పాల్పడితే జీవితకాలం బైండోవర్ల పాలవుతారని అన్నారు.




మధిర, బోనకల్, చింతకాని, ఎర్రుపాలెం, ముదిగొండ

## జిల్లాప్రధాన న్యాయమూర్తిని కలిసిన మధిర బార్ అసోసియేషన్



*మధిరరూరల్, మే 3, ప్రభాతవార్త:*

ఖమ్మంలోని కోర్టులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి గుంతా రాజగోపాల్‌ను మధిర కోర్టు బిల్డింగ్ కమిటీ చైర్మన్ కట్టా పూర్ణచంద్రరావు, బార్ అససియేషన్ ఉపాధ్యక్షుడు జె.రమేష్, సీనియర్ న్యాయవాది నంబూరు జనార్ధన్‌రావులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్‌ను శాలువాతో సన్మానించారు. కోర్టు నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలని అదేవిధంగా నూతనంగా మంజూరైన సబార్డినేట్ కోర్టును త్వరితగతిన ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. సానుకూలంగా స్పందించిన ప్రధాన న్యాయమూర్తి రాజగోపాల్ త్వరితగతిన పనులు ప్రారంభమయ్యేవిధంగా చూస్తామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

## హోమ్ ఓటింగ్‌ను పరిశీలించిన ఆర్డీవో




*మధిరరూరల్, మే 3, ప్రభాతవార్త:*

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం మధిరలో ప్రారంభమైన హోమ్ ఓటింగ్ కార్యక్రమాన్ని ఖమ్మం ఆర్డీవో గణేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయోవృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి వారితో ఓటు వేయించాలని సూచించారు. ఈనెల 8వతేదీ వరకు హోమ్ ఓటింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయమై ముందస్తుగా ఓటర్లకు సమాధానం ఇచ్చి వెళ్లాలని పేర్కొన్నారు. హోమ్ ఓటింగ్‌ను పకడ్బందీగా చేపట్టాలని తహసీల్దార్ వెంకటేశ్వర్లును ఆదేశించారు. ఆర్డీవో వెంట తహసీల్దార్ వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## ఎక్సలెన్స్ అవార్డు అందుకున్న మధిర విద్యార్థిని



*మధిరరూరల్, మే 3, ప్రభాతవార్త:*

మధిరకు చెందిన ఆదిమూలం శ్రీనివాసరావు కుమార్తె ఆదిమూలం అస్మిత హైదరాబాద్‌లోని మల్లారెడ్డి ఇంజనీరింగ్‌లో చదువుతుంది. మధ్యతరగతి కుటుంబానికి చెందిన అస్మిత కష్టపడి చదివి ఇంజనీరింగ్ విభాగంలో రెండో ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా అస్మితకు కళాశాల యాజమాన్యం అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డును ప్రధానం చేసింది. ఇంజనీరింగ్ విభాగంలో అకాడమిక్ ఎక్సలెన్స్ అందుకున్న అస్మితను పట్టణ ప్రజలు, బంధువులు అభినందించారు.

# సీఎం రేవంత్‌రెడ్డి సభా ప్రాంగణం వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ





*కొత్తగూడెం క్రైం, మే 3 - ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా శనివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరగనున్న బహిరంగ సభా ప్రాంగణం వద్ద భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు పరిశీలించారు. హెలీప్యాడ్, పార్కింగ్ స్థలాలను సందర్శించి పట్టణంలో ట్రాఫిక్ రెగ్యులేషన్ గురించి అధికారులకు కొన్ని సూచనలను చేశారు. సామాన్య ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ సాయి మనోహర్, కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్, పాల్గొన్నారు.




చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్

## ఘనంగా ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవం



*రుద్రంపూర్, మే 3 - ప్రభాతవార్త:* ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ నాయకులు ఆల్బర్ట్, పితాంబరరావుల ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి. హెడ్డాఫీస్, సెంట్రల్ వర్క్‌షాప్, సివిల్



డిపార్ట్‌మెంట్‌లలో జెండా ఆవిష్కరించారు. స్వాతంత్ర్యం రాకముందే పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, శంకర్‌రావు దియో జగ్జీవన్‌రామ్‌లు కలిసి కార్మికుల శ్రేయస్సు కోసం యూనియన్‌ను ఏర్పాటు చేశారన్నారు. కార్మికుల హక్కుల సాధన కోసం ఐఎన్‌టీయూసీ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో అభిషేక్, మహేష్‌కుమార్, సునీల్, తిరుపతిరావు, స్వామి, పరమేష్, సత్యనారాయణ, శ్రీనివాస్, కృష్ణ ప్రసాద్, బాల, శ్రీనివాస్, మడవి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఘనంగా ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ వేడుకలు



*రుద్రంపూర్, మే 3 - ప్రభాతవార్త:* ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆదేశానుసారం సెక్రటరీ జనరల్ జనక్‌ప్రసాద్ నాయకత్వంలో ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఓసీలు, గనులు, డిపార్ట్‌మెంట్‌లలో జెండా ఆవిష్కరణ జరిగింది. ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ పాల్గొని పతాకావిష్కరణ చేశారు. పార్లమెంట్ ఎన్నికల్లో రఘురాంరెడ్డిని గెలిపించాలని కోరారు. సీఎం రేవంత్‌రెడ్డి సభకు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు. కాల్వ నాగభూషణం, గోపు కుమారస్వామి, రాజయ్య, సత్తార్‌పాషా, మోహన్‌రెడ్డి, శనిగరపు కుమార్, శంకర్‌బాబు, సాగర్, భీముడు, అలశోక్, సైమన్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాల తనిఖీ

*సూతనకల్,3మే,ప్రభాతవార్త:* ఈనెల 13న జరుగనున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఎన్నికల సిబ్బందికి,ఓటర్లకు ఏర్పాటు చేసే మౌలిక సదుపాయాల ఏర్పాట్లను మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని వసతులను ఎంపిడివో సునీత శుక్రవారం తనిఖీ చేశారు. ఎండ తీవ్రత అధికంగా ఉన్న దృష్ట్యా పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు చలువ పందిళ్ల ఏర్పాటుకై పోలింగ్ కేంద్రాలను పరిశీలించినట్లు తెలిపారు.

## వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి



*కొత్తగూడెం స్పోర్ట్స్, మే 3 - ప్రభాతవార్త:* జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామరెడ్డి అన్నారు. స్థానిక శ్రీ ఇంక్లైన్ తెలంగాణ క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన రెల్లింగ్ వేసవి శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. 50 మంది బాలబాలికలు ఈ శిక్షణలో పాల్గొనగా వారిని ఉద్దేశించి మాట్లాడారు. బాలబాలికలకు పాఠశాలల సెలవులను



పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ద్వారా నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను బాల, బాలికలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని, ప్రతీ ఒక్కరూ చదువుతో పాటు క్రీడల పట్ల ఆసక్తి కనపర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ శిబిరం ఇంచార్జి కాశీహుస్సేన్, కోచ్ నిహారిక, ఇనిగాల మొగిలి పాల్గొన్నారు.

## జీఎం పర్సనల్ బసవయ్యకు ఘన సన్మానం





*కొత్తగూడెం అర్బన్, మే 3 - ప్రభాతవార్త:* ఉద్యోగ విరమణ పొందిన సింగరేణి జీఎం పర్సనల్ బసవయ్యను ప్రకృతి ఆశ్రమంతో గురువారం రాత్రి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శాలువాలు కప్పి జ్ఞాపికలను అందజేశారు. ఆయన సేవలను కొనియాడారు. ఆశ్రమ నిర్వాహకుడు సుగుణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానంద్, కృష్ణయ్య, జేబీ శౌరి, మారపాక రమేష్, గుండవనేని సతీష్, కమలారాణి, మొక్కల రాజశేఖర్, మహ్మద్ ముస్తఫా, ప్రసాద్, గద్దం రాజశేఖర్, జుబేదా, షేక్ నబీ సాహెబ్, నరసింహారావు, భిక్కులాల్, శివ, సురేష్ నాయక్, జోగారావు, పిచ్చయ్య, శంకర్, కొండ జంపన్న తదితరులు పాల్గొన్నారు.



## వేసవి తీవ్రత దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలి - కలెక్టర్ ప్రియాంక ఆల

*కొత్తగూడెం కలెక్టరేట్, మే3 - ప్రభాతవార్త:* జిల్లావ్యాప్తంగా వడగాల్పులు, ఉష్ణోగ్రతలు తీవ్రరూపం దాల్చుతున్న క్రమంలో జిల్లా వాసులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల సూచించారు. దాహం వేయకపోయినా వీలున్నప్పుడు శుభ్రమైన తాగునీటిని సేవించాలన్నారు. బయటకు వెళ్లే సమయంలో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు వెంట ఉంచుకోవాలని, ఇంటివద్ద తయారు చేసిన నిమ్మరసం, మజ్జిగ, లస్సీ వంటి చలువనిచ్చే పానియాలకు ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. నీటిశాతం ఎక్కువగా ఉండే సీజనల్ పండ్లు, కూరగాయాలను తీసుకోవాలన్నారు. వదులుగా ఉండే కాటన్ దుస్తులను ధరించాలన్నారు. మధ్యాహ్నం 11 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు అవసరమైతే తప్ప ఎండల్లో బయట ఉండవద్దని సూచించారు.

## సీఎం సభను విజయవంతం చేయండి



*కొత్తగూడెం, మే 3 - ప్రభాతవార్త:* సీఎం రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేయాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు ఎడవల్లి కృష్ణ కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల ప్రచారంతో పాల్గొంటారని, ప్రకాశం స్టేడియంలో జరిగే ఈ సభకు జిల్లా నలుమూలల నుంచి భారీగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళా నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడుదాం



*కొత్తగూడెం, మే 3 - ప్రభాతవార్త:* మోడీ నిరంకుశ పాలనకు చరమగీతం పాడుదామని, ఐక్యతతో కాంగ్రెస్‌ను గెలిపిద్దామని అఖిలపక్షం నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక శేషగిరి భవన్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... దేశంలో మోడీ నిరంకుశ పాలన రోజురోజుకు ఎక్కువవుతోందని, ఈసారి జరిగే ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పక తప్పదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సాబీర్‌పాషా, జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖరరావు, చలిగంటి శ్రీనివాస్, చంద్రగిరి శ్రీనివాస్‌రావు, కంచర్ల జమలయ్య, మాచర్ల శ్రీనివాస్, చారి, బోయిన విజయ్‌కుమార్, గిద్దాడ నగేష్, కాంగ్రెస్ నాయకులు కోనేరు సత్యనారాయణ, నాగ సీతారాములు, జేవీఎస్ చౌదరి, తూము చౌదరి, తోట దేవీప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## గాలిదుమారంలో ఇంటి పైకప్పు రేకులు ధ్వంసం



*పాల్వంచ క్రైం, మే 3 - ప్రభాతవార్త:* మండలంలోని దంతెలబోర ఎస్సీ కాలనీ పంచాయతీలో సీతారాంపురం వలస ఆదివారం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఈదురు గాలులు, గాలి దుమారం బీభత్సం సృష్టించింది. సుమారు 25 ఇళ్ల పైకప్పు రేకులు లేచిపోయి ధ్వంసమయ్యాయి. అధికారులు పరిశీలించి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

## సీఎం సభ ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి తుమ్మల



కొత్తగూడెం, మే 3 - ప్రభాతవార్త:

ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి, మహబూబాబాద్ ఎంపీ అభ్యర్థి బలరాం నాయక్‌ల విజయాన్ని కాంక్షిస్తూ శనివారం కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో జరిగే సీఎం రేవంత్‌రెడ్డి బహిరగ సభ ఏర్పాట్లను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం పరిశీలించారు. ఎమ్మెల్యే కూనంనేని, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌లతో కలిసి ప్రకాశం స్టేడియంలో సభాస్థలిని చూశారు. ఉదయం 10 గంటలకు సీఎం సభా స్థలికి చేరుకుంటారని, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం పార్టీల నాయకులు వేలాదిగా తరలి రావాలని కోరారు. సీఎం సహకారంతో త్వరలోనే రైతుబంధు, పంట నష్టం, సాగునీటిని కూడా అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరి బ్రహ్మయ్య, విజయబాబు, బిక్కసాని నాగేశ్వరరావు, టీపీసీసీ నాగసీతారాములు, గోపాలరావులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు మహిళ మృతి

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



దుమ్ముగూడెం మండల పరిధిలోని అడవిరామవరం గ్రామానికి చెందిన సున్నం చిన్నక్క (54) అనే మహిళ గురువారం వరినూర్పిడికి వెళ్ళి వడదెబ్బకు గురై శుక్రవారం మృతిచెం దింది. మృతురాలు చిన్నక్కకు వడదెబ్బ తగలడంతో కుటుంబసభ్యులు ఆమెకు వైద్య చికిత్సల నిమిత్తం భద్రాచలం తరలించారు. వైద్యుల సూచనల మేరకు మెరుగైన వైద్యం కోసం ప్రైవేటు ఆసుపత్రికి వెళ్తుండగా మార్గ మాధ్యలో మృతిచెందింది. మృతదేహాన్ని మాస్‌లైన్ మండల కమిటీ నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. వడదెబ్బకు గురై మృతిచెందిన సున్నం చిన్నక్క కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## కరుణించిన వానదేవుడు



బూర్గంపహాడ్ ప్రభాతవార్త:

చాలా రోజుల నుంచి 44 డిగ్రీల వరకు నమోదవుతున్న ఉష్ణోగ్రతతో ఉక్కిరి బిక్కిరి అయిన ప్రజలు శుక్రవారం కురిసిన భారీ వర్షానికి ఉపశమనం పొందారు. బూర్గంపహాడ్ మండలంలో ప్రతిరోజు ఉష్ణోగ్రతలు పెరగడంతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఉదయం 7 గంటల నుంచి మొదలైన వేడి, రాత్రి పది గంటల వరకు వేడి గాలులు ఉక్కపోతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. భగ్గుమంటున్న ఉష్ణోగ్రతలతో చిన్న పిల్లలు వృద్దులు బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. భారీగా పెరిగిన ఉక్కపోతతో తడిసి ముద్ద అవుతున్నారు. ఈ నేపథ్యంలో కరుణించిన వానదేవుడు భారీ వర్షం కురిపించడంతో కొంతవరకు వాతావరణం చల్లబడింది. భారీ ఈదురుగాలులు ఉరుములు మెరుపులతో ప్రారంభమైన వర్షం సుమారు గంటసేపు కురిసింది. వడగళ్లతో కూడిన వర్షం పడింది. చాలా రోజుల నుంచి ఎండ వేడితో ఇబ్బందులు పడిన ప్రజలు వర్షం పడటంతో కొంతవరకు ఉపశమనం పొందారు. కరెంట్‌కి అంతరాయం ఈదురు గాలులతో కూడిన వర్షాలకు చెట్లు కరెంటు తీగలపై స్తంభాలపై పడడంతో స్తంభాలు పక్క కొరిగాయి కొంతసేపు కరెంటు అంతరాయం కలిగింది. మండల విద్యాశాఖ అధికారులు తీగలపై పడ్డ చెట్లను తొలగించారు. విద్యుత్తును పునరుద్ధరించారు.



## పెద్దమ్మతల్లికి పంచామృతాభిషేకం





పాల్వంచ అర్బన్, మే 3 - ప్రభాతవార్త:

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి అమ్మవారికి శుక్రవారం పంచామృతాభిషేకం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకొని అమ్మవారికి పూజలు చేశారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించిన అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూల విరాట్‌కు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచహారతులు, నివేదన నిరాజన మంత్రపుష్పం పూజలు చేశారు.

## ప్రజల్లో ధైర్యం నింపేందుకు పోలీసుల ఫ్లాగ్‌మార్చ్




దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛయుత వాతావరణంలో వినియోగించుకునే విధంగా వారికి ధైర్యం భరోసా కల్పించడం కోసమే పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ ఉద్దేశ్యమని దుమ్ముగూడెం సీఐ బి.అశోక్‌బాబు తెలిపారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం, ములకపాడు గ్రామాల్లో శుక్రవారం దుమ్ముగూడెం పోలీసులు, సీఆర్‌పీఎఫ్ 141 బెటాలియన్ సిబ్బంది ఫ్లాగ్‌మార్చ్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా దుమ్ముగూడెం సీఐ మాట్లాడుతూ .. ప్రజలు ఎలాంటి ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, ఎన్నికల కమీషన్ నియమాలను పాటించాలని ఆయన ప్రజలకు తెలిపారు. ఎలక్షన్ కమీషన్ నియమాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీఎఫ్ 141ఏ అసిస్టెంట్ కమాండెంట్ రేవంతిఅర్జునన్, సీఆర్‌పీఎఫ్ ఇన్స్‌పెక్టర్ పి.కాశయ్య, నదాఫ్, దుమ్ముగూడెం ఎస్సై కేశవరావు, పలువురు సీఆర్‌పీఎఫ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బకు పశువుల కాపరి మృతి



దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

మండల పరిధిలోని మహాదేవపురం గ్రామానికి చెందిన పాయం లక్ష్మయ్య (55) అనే పశువుల కాపరి వడదెబ్బకు గురై శుక్రవారం మృతిచెందాడు. మృతుడు పాయం లక్ష్మయ్య రోజువారీగా పశువులు మేపడానికి గ్రామశివారులోకి పశువులను మేపడానికి వెళ్ళాడు. ఈ క్రమంలో వడదెబ్బకు గురై వాంతులు, విరోచనాలు అవ్వగా ఆరోగ్య విషమించి మృతిచెందాడు. మృతదేహాన్ని బీఆర్ఎస్ పార్టీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు అన్నె సత్యనారాయణమూర్తి సందర్శించి నివాళులు అర్పించారు. మృతుడు పాయం లక్ష్మయ్య కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.




### పాల్వంచ, ములకలపల్లి, లక్ష్మిదేవిపల్లి, చంద్రుగొండ

## దుర్గా చిత్ర షూటింగలో పాల్గొన్న నటుడు అప్పారావు



పాల్వంచ, మే 3 - ప్రభాతవార్త:

దుర్గ చిత్రం మొదటి షెడ్యూల్ పూర్తి చేసుకొని మార్కండేయ మూవీస్ పతాకంపై నిర్మిస్తున్న చిత్రంలో జబర్దస్త్ ఫేమ్, సినిమా ఆర్టిస్టు అప్పారావు షూటింగ్‌లో పాల్గొన్నారు. చేనేత ఫ్యామిలీలో జన్మించినటువంటి ఒక యువకుని కథ ఈ దుర్గ. తన ఆశయాన్ని ఏ విధంగా నెరవేర్చుకున్నాడో అనే కథాంశంతో వస్తున్నటువంటి చిత్రం ఇది. ఈ చిత్రం షూటింగ్ 2-5-2024లో త షూటింగ్‌ను కొత్తగూడెం పరిసర ప్రాంతంలో చిత్రీకరించడం జరిగింది. సినీ నటుడు అప్పారావు మాట్లాడుతూ...ఈ చిత్రం ఖచ్చితంగా ప్రేక్షకులకు నచ్చుతుందని అన్నారు. ప్రతీ ఒక్కరూ చూడదగ్గ చిత్రమని అన్నారు. దర్శకుడు బొమ్మ హరిప్రసాద్, ఉప్పుల నాగరాజు, డాక్టర్ స్వామి పాల్గొన్నారు.

## నిరుపేద వృద్దుడికి వీల్‌చైర్ అందజేత



పాల్వంచ అర్బన్, మే 3 - ప్రభాతవార్త:

స్పైనల్ కార్డ్ పనిచేయకపోవడంతో ఇబ్బందులు పడుతున్న వయోవృద్దుడు అప్పారావుకు చలువాది ట్రస్టు అక్కున చేర్చుకుంది. ఆయన ఆరోగ్య పరిస్థితి, ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని సాయం చేసేందుకు ముందుకొచ్చింది. ఈ విషయం గరించి తెలుసుకున్న వెంటనే సదరు వ్యక్తికి ఎలాగైతే వీలుగా ఉంటుందే అదే విధంగా వీల్‌చైర్‌ను ఆర్డర్‌పై చేయించి శుక్రవారం చలువాది ప్రకాష్ చేతుల మీదుగా అందించారు. తన బాధను అర్థం చేసుకొని వీల్‌చైర్‌ను అందించినందుకు చలువాది కుటుంబానికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చలువాది ప్రకాష్, రాజ్యలక్ష్మీ దంపతులు, దోగుపరిసత నగేష్, వనమా మ్య, సాయివర్షిత్, సాయి రూపిా, ప్రేమ్‌కుమార్, సాయి ఎస్ఆర్‌వీ పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న నాటుసారా పట్టివేత

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

తోగ్గూడెం గ్రామశివారులో హెడ్‌కానిస్టేబుల్ ప్రసాద్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా .. ఒక వ్యక్తి అక్రమంగా నాటుసారాను తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. సుజ్ఞానపురం గ్రామానికి చెందిన భూక్యాలాల్ అనే వ్యక్తి పోలీసులను చూసి కంగారు పడుతుండగా అతడిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద 40 లీటర్ల నాటుసారాను స్వాధీన పరుచుకున్నారు. నాటుసారాను, మోటార్ సైకిల్‌ను నిందితుడు భూక్యాలాల్‌ను పోలీసు స్టేషన్‌కు తరలించగా .. ఎస్సై కేశవరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# విద్యార్థినిలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు సమకూరేలా చర్యలు చేపట్టాలి

## ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్

**భద్రాచలం, ప్రభాతవార్త :**

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుపబడుతున్న ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు తిరిగి పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థినిలకు ఇబ్బందులు కలుగకుండా అన్ని సౌకర్యాలు సమకూరేలా చర్యలు చేపట్టాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలో ఎస్‌టీజీహెచ్ ఆశ్రమ పాఠశాల, వసతి గృహాన్ని ఆయన పరిశీలించారు. పాఠశాలల్లోని తరగతి గదులలో ఏర్పాటు చేసిన ఫ్యాన్, ట్యూబ్ లైట్లను విద్యార్థులకు సమకూర్చిన మంచాలను, అలాగే పాఠశాలలో డార్మెటరి, డైనింగ్ హాల్, పాఠశాల ఆవరణ, టాయిలెట్స్‌లు, బాత్రూంలను, పాఠశాల సీలింగ్‌ను ఆయన పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ .. పాఠశాలలు ప్రారంభించే నాటికి అనగా జూన్ 12 కంటే వారం రోజుల ముందే పాఠశాలలో ఏదైనా మరమ్మత్తులు ఉంటే వెంటనే పనులను ప్రారంభించాలని, విద్యార్థులు వేసవి సెలవులలో వారి ఊర్లకు వెళ్లి అక్కడ వాతావరణానికి అలవాటు పడిపోయి తిరిగి పాఠశాలలు తెరవగానే పాఠశాలలకు వచ్చే నాటిని ప్రతి ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలు సర్వ సుందరంగా తీర్చిదిద్దాలని పిల్లలకు ఇంటిని మరిపించేలా ఏర్పాటు చేయాలని, విద్యార్థినిలు కింద పడుకోకుండా అందరికి మంచాలు సమకూర్చాలని, అదేవిధంగా టాయిలెట్లు, బాత్రూంలు, మైనర్ రిపేర్లు చేయించి శుభ్రంగా ఉండేలా చూడాలని, విద్యార్థులకు మంచినీరు అందించడానికి బోర్లుగాని, మంచినీటి పంపులు కానీ, రిపేర్లు ఉంటే త్వరిత గతిన చేయించాలని, పిల్లలు భోజనాలు చేసిన తరువాత ప్లేట్లు కడుక్కోవడానికి ఏర్పాటు చేసిన ట్యాంకును పరిశీలించి, ట్యాంకు చుట్టూ మురికి నీరు లేకుండా ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండాలని, అలాగే పాఠశాలల్లో విద్యార్థినిలకు సమకూర్చిన డబుల్‌కాట్ మంచాలు కట్ చేయించి ప్రతి విద్యార్థి మంచాల మీదే పడుకునేలా ఏర్పాట్లు చేయాలని, స్పెషల్ ఆఫీసర్ అయిన డీటీఆర్‌వోఎఫ్ఆర్ శ్రీనివాస్‌కు ఆదేశించారు. అలాగే పాఠశాల ప్రహారీ గోడ, పాఠశాల తరగతి గదులలో తప్పనిసరిగా వైట్‌వాష్ చేయించాలని, ప్రతి తరగతి గదిలో తప్పనిసరిగా ట్యూబ్‌లైట్లు, ఫ్యాన్‌లు అమర్చాలని, నాలుగు బెడ్లకు కలిపి తప్పనిసరిగా ఫ్యాన్‌ల సౌకర్యం కల్పించాలని అన్నారు. పాఠశాల ఆవరణ చుట్టూ సైడ్ కాలువలు ఏమైనా ఉంటే రిపేర్లు చేయించాలని, మురికి నీరు ఆగకుండా బయటకు పోయే ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. ప్రస్తుతం వేసవిలో పాఠశాలలకు సెలవులు ఉన్నందున, పాఠశాలలు అపరిశుభ్రంగా ఉంచకుండా ప్రతి రోజు శుభ్రం చేయించాలని, అందుకు తప్పనిసరిగా సిబ్బందిని ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలకు సంబంధించిన మైనర్ రిపేర్లు మాత్రం పనులు ప్రారంభించాలని, పనులను హెచ్‌ఎం స్థానికంగా ఉండి నాసిరకంగా పనులు కాకుండా నాణ్యతగా ఉండేటట్లు చేయించుకోవాలని అన్నారు. అనంతరం పాఠశాల ఆవరణం ముందు ఖాళీగా ఉన్న ప్రదేశంలో స్టాఫ్ కొరకు రెస్ట్‌రూం నిర్మాణం కొరకు ప్రతిపాదనలు తయారు చేయాలని స్పెషల్ ఆఫీసర్‌కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల, వసతి గృహం హెచ్.ఎం.పద్మావతి, ఉపాధ్యాయుడు రమేష్, తదితరులు పాల్గొన్నారు.





# 85 సంవత్సరాల పైబడిన వారి కోసం హోమ్ ఓటింగ్ ప్రారంభం

## హోం ఓటింగ్ ప్రక్రియను ఆకస్మిక తనిఖీ చేసిన రిటర్నింగ్ అధికారి

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్రం ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు 16 -మహబూబాబాద్ (ఎస్టీ) పీసీ పరిధిలోని 110 -పినపాక (ఎస్టీ) అసెంబ్లీ సెగ్మెంట్లో దివ్యాంగులు, 85 సంవత్సరాల పైబడిన వారి కోసం హోమ్ ఓటింగ్ సంబంధిత అధికారులు ప్రారంభించడం జరిగిందని 110 -పినపాక (ఎస్టీ) అసెంబ్లీ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ అన్నారు. శుక్రవారం బూర్గంపహాడ్ మండలంలోని సోంపల్లి, రెడ్డిపాలెం గ్రామాలలో తహసిల్దార్ ఆర్డై, ఓటింగ్ బృందాలతో హోమ్ ఓటింగ్ నిర్వహణ ప్రారంభమైన హోం ఓటింగ్ ప్రక్రియను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. పార్లమెంట్ ఎన్నికలు -2024లో భాగంగా ఎన్నికల సంఘం, ప్రధాన ఎన్నికల అధికారి తెలంగాణ ఆదేశానుసారం పినపాక అసెంబ్లీ సెగ్మెంట్‌లోని ఏడు మండలాల్లో 45 మంది 80 సంవత్సరాల పైబడిన వారు 78 మంది దివ్యాంగులు హోం ఓటింగ్ కొరకు ధరఖాస్తు చేసుకున్నారని ఆయన అన్నారు. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు, రూట్ మ్యాప్‌లు జారీ చేయడం జరిగిందని, అట్టి రూట్ మ్యాప్‌లు పోలింగ్ సిబ్బంది, ఓటింగ్‌లో పాల్గొనే ఓటర్ల వివరాలు సంబంధిత పార్టీలు పోటీ చేసే అభ్యర్థులకు తెలియజేయడం జరిగిందని అన్నారు. హోమ్ వోటింగ్ ప్రక్రియ నిబంధనల ప్రకారం 8 మే నాటికి పూర్తి చేయాలని, హోం ఓటింగ్ పోస్టల్ బ్యాలెట్, ఓట్ల వివరాలు, పోటీలో ఉన్న అభ్యర్థులకు తెలియజేసి వయోవృద్ధులు ,దివ్యాంగుల ఇండ్లకు వెళ్ళి కుటుంబసభ్యుల సమక్షంలో తప్పనిసరిగా హోమ్ ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. హోమ్ ఓటింగ్ ప్రక్రియకు నియమించబడ్డ సిబ్బంది తప్పనిసరిగా ఓటర్ జాబితాలో సంబంధిత వయో వృద్ధుల పేర్లు దివ్యాంగుల పేరు పోలింగ్ స్టేషన్ ఏ పరిధిలో ఉన్నది తప్పకుండా పరిశీలించి తరువాతనే ఆ వ్యక్తి యొక్క ఓటు నమోదు చేయాలని, ప్రతీది ఫోటో, వీడియో కవరేజీ తప్పనిసరిగా చిత్రీకరణ చేయాలని సంబంధిత తహసిల్దార్‌లు, హోమ్ ఓటింగ్ బృందాలకు ఎన్నికల నిబంధనల తెలియజేసి, ఏ గ్రామంలో వయో వృద్ధులు, దివ్యాంగులు ఉన్నారో తెలుసుకుని, తప్పనిసరి ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని, ఏ ఒక్క ఓటరును మిస్ చేయకూడదని, హోం ఓటింగ్ ప్రక్రియ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే సిబ్బందికి ఎన్నికల నిబంధనల ప్రకారం శాఖ పరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వారి యొక్క విధులు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బూర్గంపహాడ్ తహసిల్దార్ ముజాహిద్, ఆర్.ఐ గెజిటెడ్ అధికారులు, పీవోలు, ఓటింగ్ బృందం తదితరులు పాల్గొన్నారు.





# కామేపల్లి మండలంలో ప్రారంభమైన హోమ్ ఓటింగ్

**కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:**

ఎన్నికల కమిషనర్ ఆదేశాల మేరకు కామేపల్లి మండలంలో హోమ్ ఓటింగ్ ను శుక్రవారం నుండి ప్రారంభించారు.85సంవత్సరాలు వయస్సు పైబడిన వారు, దివ్యాంగులు ఎవరైతే పోలింగ్ కేంద్రానికి రాలేకపోతున్నారో వారికి హోమ్ ఓటింగ్ అవకాశం కల్పించింది.ముందుగా గుర్తించిన వారి ఇళ్ళకు ఎన్నికల సిబ్బంది వెళ్ళి ఓటింగ్ ప్రక్రియను చేపట్టారు.పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఈ సందర్భంగా ప్రతి ఓటరు ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని హోమ్ ఓటింగ్‌లో పాల్గొన్న దివ్యాంగు ఉపాధ్యాయుడు సపావట్ కిషన్ కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల సిబ్బంది బి.తారాదేవి, రమేష్, సక్రు, అనురాధ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# యాచకులకు నిలయంగా మారిన జమలాపురం బస్టాండ్

### ఏపీ నుంచి బస్సులు ఫుల్.. తెలంగాణ నుంచి నిల్


### బస్టాండ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ప్రయాణీకుల విజ్ఞప్తి





**(ఎర్రుపాలెం-ప్రభాతవార్త):**

తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన ఖమ్మంజిల్లా ఎర్రుపాలెం మండలం జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం సమీపంలో 40ఏళ్ల క్రితం రెండెకరాల్లో బస్టాండ్ నిర్మాణాన్ని చేపట్టారు. ఆతర్వాత నాలుగు సంవత్సరాల వ్యవధిలోనే బస్టాండ్ నిర్మాణాన్ని పూర్తిచేశారు. గత 15సంవత్సరాల నుంచి ఈ బస్టాండ్ నిర్వహణ గురించి పట్టించుకోకపోవడంతో శిథిలావస్థకు చేరుకుంది.దీంతో ఈ బస్టాండ్ యాచకులకు నిలయంగా మారడంతోపాటు మందుబాబులకు అడ్డాగా మారింది. రెండు తెలుగు రాష్ట్రాల సరిహద్దులో ఉన్న ఈ బస్టాండ్‌కు నిత్యం ఏపీ, తెలంగాణ రాష్ట్రాలకు బస్సుల రాకపోకలు సాగేవి. ప్రస్తుతం ఈ బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో దీన్ని నిర్వహణ గురించి పట్టించుకొనే నాథుడే కరువయ్యారని ప్రయాణీకులు ఆరోపిస్తున్నారు. తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుంటున్నారు. ఇంత ప్రాధాన్యత కల్గిన ఆలయ సమీపంలో నిర్మించిన ఆర్టీసీ బస్టాండ్ నిరుపయోగంగా మారింది. గతంలో ఈ బస్టాండ్‌లోకి నిత్యం బస్సులు రాకపోకలు సాగించేవి. రెండేళ్ల క్రితం ఆర్టీసీ అధికారుల కనుసన్నల్లో కొందరు బస్టాండ్‌లోని కొంత భాగాన్ని ఆక్రమించుకొని దుకాణాలు ఏర్పాటుచేసుకున్నారు. ఆర్టీసీ అధికారులు దుకాణదారుల నుంచి వేలాదిరూపాయలు వసూలు చేసి సంస్థకు కొంతమేర నగదును జమ చేసేవారనే ఆరోపణలు విన్పించాయి. దీంతో పలు పత్రికల్లో కథనాలు రావడంతో ఆర్టీసీ అధికారులు బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటుచేసిన దుకాణాలను తొలగించారు. గత 15ఏళ్ల నుంచి బస్టాండ్ నిర్వహణను పట్టించుకోకపోవడంతో యాచకులకు నిలయంగా మారింది. బస్టాండ్‌లోని ఫ్లోరింగ్ పగిలిపోవడంతోపాటు శ్లాబ్ పెచ్చులూడి చువ్వలు బయటకు కన్పిస్తున్నాయి. అంతేకాకుండా బస్టాండ్ చుట్టూ ఏపుగా పిచ్చిమొక్కలు పెరగడంతో బస్టాండ్ ఆనవాళ్లే లేకుండాపోయింది. ప్రస్తుతం బస్టాండ్ శిథిలావస్థకు చేరుకోవడంతో ఏపీ నుంచి వచ్చే బస్సులు రోడ్డుపైనే నిలిపి ప్రయాణీకులను ఎక్కించుకోవాల్సిన దుస్థితి నెలకొంది. బస్టాండ్ నిరుపయోగంగా ఉండటంతో తెలంగాణ రాష్ట్రంలోని మధిర డిపోకు చెందిన బస్సులను సైతం నిలిపివేశారు. మధిర డిపో నుంచి ఒక బస్సు సర్వీస్‌ను జమలాపురం మీదుగా మైలవరం వరకు మాత్రమే నడుపుతున్నారు. ఇదిలా ఉంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గన్నవరం, తిరువూరు, ఇబ్రహీంపట్నం, విజయవాడ డిపోల నుంచి నిత్యం బస్సు సర్వీస్‌లు నడుపుతున్నారు. జమలాపురం శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయానికి పండుగల సమయంలో భక్తులు వేలాదిగా తరలివస్తుంటారు. ఇంత ప్రాధాన్యత కల్గిన ఈ గ్రామానికి కేవలం ఒక బస్సు సర్వీస్‌ను మాత్రమే నడుపుతున్నారని ప్రయాణీకులు, భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల జమలాపురం ఆలయాన్ని సందర్శించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆలయ అభివృద్ధికి రూ.వందకోట్లకు ప్రతిపాదనలు పంపించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికైనా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చొరవ తీసుకొని బస్టాండ్ అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడంతోపాటు బస్సు సర్వీస్‌లను నడిపేలా చర్యలు తీసుకోవాలని భక్తులు, ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.



# రిజిస్ట్రేషన్ భూమిని కబ్జాచేసేందుకు ప్రయత్నాలు

### కోర్టులో తీర్పులు తమకు అనుకూలంగా వచ్చాయి

### కొందరు వ్యక్తులు బెదిరింపులకు పాల్పడుతున్నారు

### సంబంధంలేని అంశాల్లో తలదూర్చి వివాదాలు చేస్నున్నారు

### విలేకర్ల సమావేశంలో బాధితుడు వాసిరెడ్డి శ్రీనివాసరావు



**ఖమ్మం ప్రభాతవార్త:**
ఖమ్మంనగరంలోని రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి క్యాంపు కార్యాలయం సమీపంలోని శ్రీనగర్ కాలనీ 15వ వీధి చివరి భాగంలో చోటు చేసుకున్న ఇల్లు ద్వంసం అంశంలో ఆ భూమికి మాకు ఎటువంటి సంబంధం లేదని అయిన కూడా కొందరు వ్యక్తులు కక్ష్యపూరితంగా వ్యవహరించి బెదిరింపులకు పాల్పడుతున్నారని ఖమ్మం నగరానికి చెందిన వాసిరెడ్డి శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెండు వర్గాల మధ్య జరిగిన గొడవ అంశాన్ని తమపై మోపేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, తమకు చెందిన రిజిస్ట్రేషన్ భూమిలోకి తాము వెళ్లుతుండగా కొందరు వ్యక్తులు ఫోటోలు తీయడం, సిసి కెమెరాలు ఏర్పాటు చేసి బెదిరింపులకు పాల్పడటం భౌతికంగా హతమార్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. తన తండ్రిగారైన వాసిరెడ్డి నాగేశ్వరరావు 1997లో వెలుగుమట్ల సర్వేనెంబర్ 494లో ఓబుల్‌రెడ్డికి చెందిన రెండు ఎకరాల భూమిని కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నామని, ఓబుల్‌రెడ్డికి ఉన్న పదిఎకరాల్లో మా కుటుంబం రెండు ఎకరాలు, కోన శారధ నాలుగు ఎకరాలు మిగిలిన నాలుగు ఎకరాలు 2005లో ఓబుల్‌రెడ్డి వారసులైన రాములమ్మ కొండారెడ్డి వెంకట సుమతి భారతి ప్లాట్లు చేసి ఐదుగురికి విక్రయించారని తెలిపారు. ప్లాట్ల విక్రయించే క్రమంలో మాకు తెలియకుండా మేము కొనుగోలు చేసిన రెండు ఎకరాలు కూడా డిక్లరేషన్ చేసి ఇచ్చారని 2007లో అనుమోలు భాస్కర్‌రావు, రాంప్రసాద్ అనే వాడు అక్రమంగా జిపిఏ పొంది మా భూమిలో కూడా వెంచర్ వేసేందుకు ప్రయత్నాలు చేశారని ఆరోపించారు. ఇదే అంశంపై 2013లో కోర్టుకు వెళ్లగా తమకు అనుకూలంగా తీర్పులు వచ్చాయని పేర్కొన్నారు. అదే భూమిని గుట్టుచప్పుడు కాకుండా చేకూరి సంధ్యారాణి, చేకూరి పద్మలు అక్రమంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని వీటిపై 2013లో కోర్టుకు వెళ్లి ఇండక్షన్ ఆర్డర్ తీసుకొస్తే 2019లో కోర్టు న్యాయ విచారణ చేపట్టి తమకు అనుకూలంగా తీర్పు ఇచ్చారని వెల్లడించారు.

ఇలా పలుమార్లు కోర్టుకు వెళ్లిన సందర్భంలో అన్ని కేసుల్లోనూ మాకు అనుకూలంగా తీర్పు వచ్చాయని వివరించారు. ఆ రెండు ఎకరాల భూమికి పెన్సింగ్ వేసిన సందర్భంలో కావాలని వివాదాలుసృష్టిస్తూ వేసిన పెన్సింగ్‌ను తొలగిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సంధ్యారాణి, పద్మల స్వగ్రామం బయ్యారం అని వారిపై ఇప్పటికే అనేక కేసులు ఉన్నాయని, బిసి సామాజిక వర్గానికి చెందిన వారు అక్రమ పద్దతిలో ఎస్సీ క్యాస్ట్ సర్టిఫికేట్ తెచ్చుకొని ఎంపిపిగా ఎన్నికైతే కలెక్టర్ స్పందించి ఆ పదవిని రద్దు చేశారని తప్పుడు కులపత్రం జారీ చేసిన తహాశీల్దార్‌ను సస్పెండ్ చేశారని తెలిపారు. వారి వల్ల తమకు తమ కుటుంబ సభ్యులకు ప్రాణహాని ఉందని మా భూమి పత్రాలు పరిశీలించి అధికారులు, కోర్టులు తగిన న్యాయం చేసి ఆదుకోవాలని తమను బెదిరింపులకు పాల్పడుతున్న సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకర్ల సమావేశంలో మీగడ వెంకటకృష్ణ, ముళ్ల కిషోర్ తదితరులు పాల్గొన్నారు.




# నీట్ పరీక్ష వ్రాసేందుకు అధ్యాపకులు సిద్దం

### రేపు జరగనున్న నీట్ పరీక్ష

### విద్యార్ధులతో కలిసి పరీక్ష వ్రాయనున్న డిఎంఏ అధ్యాపకులు

### విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించిన మెడికల్ ఆకాడమీ



**ఖమ్మం విద్యావిభాగం, ప్రభాతవార్త:**
అత్యంత ప్రతిష్టాత్మకంగా జరగనున్న 2024 నీట్‌పరీక్షకు సర్వం సిద్దమైంది. ఖమ్మంలోని డాక్టర్స్ మెడికల్ ఆకాడమీ అధ్యాపకులు, విద్యార్ధులతో కలిసి నీట్ పరీక్ష వ్రాసేందుకు సన్నద్ధమయ్యారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా జరిగే ఈ పరీక్షల్లో తమ భవితవ్యాన్ని తెలుసుకునేందుకు విద్యార్ధులతో పోటి పడుతూ మార్గదర్శకంగా నిలువనున్నట్లు డాక్టర్స్ మెడికల్ ఆకాడమీ పిజిక్స్‌అధ్యాపకులు రాయల సతీష్‌బాబు తెలిపారు. తనతో పాటు కెమిస్ట్రీ అద్యాపకులు ఈగా భరణికుమార్, జువాలజీ అద్యాపకులు అన్వేష్, బోటని అధ్యాపకులు ఉదయ్‌కుమార్‌లు ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. విద్యార్ధులకు విద్యాబుద్దులు నేర్పి వారికి మంచి మార్కులు సాధించేందుకు విద్యాబోధన చేయడం ఒక ఎత్తు అయితే, వారితో పాటే పోటిపడుతూ ఎన్‌టిఏ వయస్సు ఎత్తివేయడం ద్వారా బైపిసి చదివిన వారు ఎవరైనా వయస్సుతో సంబంధం లేకుండా అధిక వయస్సుకల్గిన వారు నీట్ పరీక్షలో పాల్గొని పరీక్ష వ్రాసేందుకు వెసులుబాటు ఉందన్నారు. 2023లో జరిగిన నీట్ పరీక్షలో తనకు సెంట్ పర్సంట్ మార్కులు లభించాయని ఈ సారి తమ ఆకాడమీ ద్వారా పలువురు అధ్యాపకుల బృందం తమ ప్రతిభను ప్రదర్శించేందుకు విద్యార్ధులతో పోటిపడి ఈ పరీక్షకు హాజరవుతున్నట్లు తెలిపారు. విద్యార్ధుల్లో అవగాహన పెంచేందుకు ఎంబిబిఎస్ గమ్యాన్ని సులువుగా ఎలా చేరుకోవాలో క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు తమ బృందం స్వీయ అనుభవం ద్వారా నీట్ రంగంలోకి దిగుతున్నట్లు తెలిపారు. రేపు జరగే నీట్ పరీక్షకు హాజరయ్యే విద్యార్ధులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తమ ఆకాడమీ ద్వారా 2020లో ప్రభుత్వకోటాలో 18మందికి ఎంబిబిఎస్ సీట్లు 2021లో 49మందికి, 2022లో 75మందికి, 2023లో 95మందికి ఈ సంవత్సరం 100కు పైగా సీట్లు సాధించాలనే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నామని తెలిపారు.

# నీట్ పరీక్షకు పగడ్బందీగా నిర్వహించాలి

### పరీక్ష కేంద్రాలను పరిశీలించిన జిల్లా కోఆర్డినేటర్ ఆర్.పార్వతిరెడ్డి

**ఖమ్మం విద్యావిభాగం, మే3, ప్రభాతవార్త:**
దేశ వ్యాప్తంగా వైద్యవిద్యను అభ్యసించుటకు ఎన్‌టిఏ వారు నిర్వహించే నేషనల్ ఎంట్రన్స్‌పరీక్ష (నీట్)ను తమ తమ సెంటర్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలని సెంటర్ సూపరింటెండెంట్‌ల సమావేశంలో జిల్లా కో-ఆర్డినేటర్ ఆర్.పార్వతిరెడ్డి తెలిపారు.

శుక్రవారం నిర్వహించిన సెంటర్ సూపరింటెండెంట్‌ల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రతి సెంటర్ నందు ఇన్విజిలేటర్‌లను సంపూర్తిగా ఏర్పాటు చేసుకోవాలని, సిసి కెమెరాల పనితీరు పరిశీలన, మంచినీళ్ల వసతి, ఆడపిల్లల చెకింగ్ సెక్షన్, జామర్‌ల ఏర్పాటు, నోటిస్‌బోర్డ్‌లపై హాల్‌టికెట్ నెంబర్స్, రూమ్‌లు ఏర్పాట్లు, పోలీస్ డిపార్ట్‌మెంట్, హెల్త్ డిపార్ట్‌మెంట్‌లకు ముందుగానే సమాచారం అందించి సిబ్బందిని ఏర్పరచుకోవడం ఎటువంటి ఆవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు పాటించాలని వారు వివరించారు. జిల్లాలో 5సెంటర్ల సెంటర్ సూపరింటెండెంట్లు 9 మంది అబ్జర్వర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# దైవజనుల సమస్యలు పరిష్కరించాలి



**రఘునాథపాలెం, మే3, ప్రభాతవార్త:**
ఖమ్మం నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలో సుమారు 200మంది దైవజనులు ఉన్నారని దీర్ఘకాలికంగా ఉన్నటువంటి సమస్యలు పరిష్కరించాలని మండల పరిధిలోని మంచుకొండ గ్రామానికి చెందిన ఖమ్మం జిల్లా మహాసేవ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు మంద సంజీవరావు విన్నవించారు. శుక్రవారం ఈ మేరకు నియోజకవర్గంలోని దైవజనుల సమస్యలు దృష్టిలో పెట్టుకొని స్మశాన వాటికలు క్రిస్టియన్ కమ్యూనిటీ హాల్ ప్రతి మండలానికి ఏర్పాటు చేయాలని కోరుతూ ఖమ్మం లోక్‌సభ స్థానానికి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న రామ సహాయం రఘురామిరెడ్డిని ఆశ్రయించి హామీ పొందారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దైవజనులు ఆనాదిగా వివిధ సమస్యల పరిష్కారం కోసం కొరకు పోరాడుతున్న గతంలో కూడా ప్రభుత్వాలు దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాలేదని వివరించారు. అత్యధిక మంది దైవజనులు ఉన్నటువంటి నియోజకవర్గంలోని ఓటర్లందరూ తమ మద్దతును కాంగ్రెస్ భ్యర్థికి అధికారికంగా ప్రకటించారు. ఈ సందర్భంగా బరిలో నిలిచిన రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల పోలింగ్ అనంతరం గెలుపొందిన తర్వాత మీరు విన్నవించిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. తొలుత జిల్లా కమిటి ఆధ్వర్యంలో పొంగులేటి ప్రసాద్‌రెడ్డిని, రఘురాంరెడ్డితో కలిసి సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పసలపూడి రమేష్, ఉపాధ్యక్షులు ఎంఎస్ చిన్ని డేవిడ్, పి.రవికిరణ్, నందిపాటి అభిషేక్ ఇమ్మానుయేలు మారపాక పృథ్వి తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### విద్యా-వైద్యం-ఉపాధి హక్కుల సాధనకు యువత ఉద్యమించాలి

### జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ



**కార్పొరేషన్, మే 3, ప్రభాతవార్త:**
నగరంలో గిరిప్రసాద్ భవన్ నందు ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శుక్రవారం జిల్లా ప్రధాన కార్యదర్శి నానబాల రామకృష్ణ జెండా ఊపి ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏఐవైఎఫ్ 1959మే3న ఢిల్లీలో ఆవిర్భవించిందని ఆనాడు సమాజంలో ఉన్నటువంటి అసంఘటిత శక్తులను ఎదుర్కొవడం కొరకు ఒక యువజన సంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఆనాటి నుండి దేహాన్ని అయిన ముక్కలు కానిస్తం కాని దేశాన్ని ముక్కలుగా చేయనీయం అని అనేక పోరాటాలు స్వతంత్ర సమరయోధులతో చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావంలో కూడా అనేక పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. అదే విధంగా 2014లో అధికారంలోకి వచ్చిన బిజేపి పార్టీ పార్లమెంట్ సాక్షిగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ప్రతిశాఖలో రిటైర్మెంట్లే తప్ప రిక్రూట్‌మెంట్లు లేకుండా పోయాయని అందుకే యువత విద్యా-వైద్యం-ఉపాధి హక్కుల సాధనకు ఉద్యమించాలని వారు తెలిపారు. ఈ నెల 13వ తారీఖున దేశవ్యాప్త ఎన్నికల్లో నరేంద్రమోడికి తగిన గుణపాఠం చెప్పి గద్దెదింపే దానిలో ప్రధాన పాత్ర ఏఐవైఎఫ్‌తీసుకుంటుందని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మామిళ్ల శ్రీనాథరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు గణపారపు ఉపేందర్, ఏఐవైఎఫ్ వర్కింగ్‌ప్రెసిడెంట్ మద్దోజు శ్రావణ్‌కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా ఆఫీస్ బేరర్ ఉసికల రవి, వీరబాబు, విజయ్ రవి, చంద్రశేఖర్, కోటేష్, అజయ్, కిరణ్, రాము, లక్ష్మణ్, వినయ్‌కుమార్, చంటి, కౌశిక్ తదితరులు పాల్గొన్నారు.




# పినపాక సెగ్మెంట్‌లో హోం ఓటింగ్

**-ఓటు హక్కును వినియోగించుకున్న 117 మంది**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 3 :*

పినపాక అసెంబ్లీ సెగ్మెంట్‌లో దివ్యాంగులు, 85 సంవత్సరాలుపైబడినవారి కోసం శుక్రవారం హోం ఓటింగ్ నిర్వహించారు. పినపాక నియోజకవర్గంలోని 7 మండలాల్లో 45 మంది 85 సంవత్సరాలు పైబడిన వారు 78 మంది దివ్యాంగులు హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకోగా పినపాక అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ పర్యవేక్షణలో హోం ఓటింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఇందుకోసం ముందస్తుగానే ఆయా పార్టీల అభ్యర్థులు, సంబంధిత పార్టీలతో రూట్ మ్యాప్, పోలింగ్ సిబ్బంది, హోం ఓటింగ్‌లో పాల్గొనే వారి వివరాలు తెలిపారు. పినపాక నియోజకవర్గంలో 123 మందికిగాను



117 మంది శుక్రవారం హోం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఇందులో ఇద్దరు ఓటర్లు చనిపోయినట్లు, మిగతా నలుగురు తమ ఓటుహక్కు ఈ నెల 8 తేదీలోపు వినియోగించుకోవచ్చని మణుగూరు తహసీల్దార్ రాఘవరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**మణుగూరులో వీఎఫ్‌సీ ఏర్పాటు...**

మణుగూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఇందిరా క్రాంతి భవనం నందు ఓటర్ ఫెసిలిటేషన్ సెంటం(వీఎఫ్‌సీ)ను ఏర్పాటు చేసినట్లు శుక్రవారం పినపాక నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, భద్రాచలం ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్ తెలిపారు. పోలింగ్ రోజు విధుల్లో ఉండే పోలింగ్ సిబ్బంది తమ ఓటు హక్కు వినియోగించుకోవడం కోసం ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్(వీఎఫ్‌సీ)ను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ అవకాశాన్ని పోలింగ్ రోజు విధుల్లో ఉండే పోలింగ్ సిబ్బంది సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## ఇంటింటి పోలింగ్ ప్రారంభం

*కరకగూడెం,ప్రభాతవార్త:*



ఈ నెల 13వ తేదీన జరగనున్న పార్లమెంటు ఎన్నికల సందర్భంగా శుక్రవారం నుండి ఇంటింటి ఓటు ప్రక్రియ ప్రారంభమైంది..కరకగూడెం మండలం తుమ్మలగూడెం తదితర గ్రామల్లో 85 ఏళ్ల పైబడిన వారి ఇళ్లకు ఎన్నికల అధికారులు వెళ్లి 15 మందితో ఓటు వేయించారు.వాస్తవ ఓటింగ్ మే 13న ప్రారంభం కానుండగా,సీనియర్ సిటిజెన్స్, దివ్యాంగులకు,85 ఏళ్ల పైబడిన వారు.పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వారికి ఎన్నికల సంఘం ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు.ఈ ఆప్షన్ ను ఎంచుకున్నవారికి అధికారులు ఇంటివద్దకే వెళ్లి బ్యాలట్ పేపర్లను అందజేసి.వారు తమకు ఇష్టమైన పార్టీ అభ్యర్థికి ఓటువేసిన తరువాత అధికారులు బ్యాలెట్ బాక్సులో వేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ కె నాగప్రసాద్. ఉపాధ్యాయులు,మండల ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

## సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఐఎన్‌టీయూసీ లక్ష్యం

**-ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీ.త్యాగరాజన్**

*మణుగూరు, ప్రభాతవార్త, మే 3 :*



సింగరేణి కార్మికుల శ్రేయస్సే ఐఎన్‌టీయూసీ లక్ష్యం అని ఆ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీ.త్యాగరాజన్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియాలో ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో జెండా ఆవిష్కరించి మాట్లాడారు. దేశంలోనే అత్యంత ఎక్కువ సభ్యత్వం కలిగిన యూనియన్ ఐఎన్‌టీయూసీ అన్నారు. అన్ని రకాలుగా కార్మికుల హక్కుల కోసం పోరాడుతుందని, భవిష్యత్తులో ఐఎన్‌టీయూసీకి ఇంకా ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏరియా వైస్ ప్రసిడెంట్ వి.కృష్ణంరాజు, గట్టయ్యయాదవ్, జయరాజు, శ్రీనివాస్, సంతోష్, వరణ్, రామారావు, రాము, కిరణ్, రామకృష్ణ, రాందాసు, చేతన్, సురేష్, మల్లిఖార్జున్, దశరథ్, మల్లేష్, శివ, జయరాం తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ సమావేశం

*మణుగూరు, ప్రభాతవార్త, మే 3 :*



మణుగూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ప్రజాపరిషత్ సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. తొలుత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పగిడేరు ఎంపీటీసీ సభ్యురాలు కుంజా కృష్ణకుమారికి సంతాపం తెలిపి మౌనం పాటించారు. అనంతరం పార్లమెంటు ఎన్నికల కోడ్ ఉన్నందున పలు శాఖలకు సంబంధించి చర్చ జరగకుండానే వాయిదా పడ్డట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందు ఎమ్మెల్యే కోరంను పరామర్శించిన పాయం

*మణుగూరు, ప్రభాతవార్త, మే 3 :*



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య మృతిచెందడంతో విషయం తెలుసుకున్న పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు శుక్రవారం టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామంలో వారి ఇంటికి వెళ్లి పుల్లయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కోరం కనకయ్యను పరామర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎండ తీవ్రతకు గురికాకుండా తగు జాగ్రత్తలు పాటించాలి

*అశ్వాపురం,మే03,ప్రభాతవార్త.*



ఎండ తీవ్రతకు గురికాకుండా ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని మండల వైద్యాధికారి డాక్టర్ సంకీర్తన తెలిపారు.జిల్లాలో పగటి ఉష్ణోగ్రతలు 45డిగ్రీలు దాటుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్ళొద్దని,ఎండలలో ఎలాంటి రక్షణ లేకుండా తిరిగితే వడదెబ్బ సోకే ప్రమాదముందని శరీర ఉష్ణోగ్రతలను నియంత్రించే వ్యవస్థ శరీరానికి వున్నప్పటికీ వ్యవస్థ బలహీనపడినపుడు ఉష్ణోగ్రత అదుపుతప్పి వడదెబ్బ సోకే ప్రమాదముందని తెలిపారు.ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలని నీరు ఎక్కువ తాగాలని మితంగా భోజనం తినాలని ఇంట్లో కిటికీలన్నీ తెరచి వుంచాలని తెలిపారు.రోడ్లపై విక్రయించే కలుషిత ఆహారం తీసుకోరాదని మద్యం సేవించరాదని మాంసాహారం మితంగా తినాలని తెలిపారు.వడదెబ్బ తగిలిన వ్యక్తిని త్వరగా నీడకు చేర్చాలని,శరీరం సాధారణ స్థితికి వచ్చేవరకు చల్లటి నీటిలో ముంచిన తడిగుడ్డతో శరీరం తుడవాలని,ఫ్యాను లేదా చల్లని గాలి తగిలేలా చూడాలని,ఉప్పు కలిపిన మజ్జిగ లేదా చిటికెడు ఉప్పు కలిపిన గ్లూకోజ్ ద్రావణం లేదా ఓఆర్ఎస్ తాగించి దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని సూచించారు.

## ఘనంగా ఐఎన్‌టీయూసీ 77వ ఆవిర్భావదినోత్సవం

*అశ్వాపురం,మే03,ప్రభాతవార్త.*



ఐఎన్‌టీయూసీ 77వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం గౌతమీనగర్ కాలనీ గేటు ఎదురుగా భారజల కర్మాగార ఐఎన్‌టీయూసీ నాయకులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐఎన్‌టీయూసీ సీనియర్ నాయకులు కాలంగి గురువయ్య పతాకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం పట్ల ఎల్లవేళలా ఐఎన్‌టీచుసీ అగ్రగామిలో వుంటుందన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నాయకులు బానోత్ సదర్‌లాల్ రవ్‌హుస్సేన్ గద్దం రమేష్ ఎస్‌కే చక్రవర్తి పెదిరెడ్ల బాబూరావు ఎస్‌కే గాలి సోయం రమేష్ లింగా పాడ్య కేశవరావు మట్టా వీరభద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో అన్నదాతల అగచాట్లు

*అశ్వాపురం,మే03,ప్రభాతవార్త.*



మండలంలో శుక్రవారం సాయంత్రం ఆకస్మికంగా గాలిదుమ్ముతో కూడిన వర్షానికి అన్నదాతలు నానా తంటాలు పడ్డారు. తుమ్మలచెరువు ఆయకట్టు కింద యాసంగి వరికోతలు కోసిన మొండికుంట మల్లె ల మడుగు రామ చంద్రా పురం నెల్లిపాకబంజర రైతులు ధాన్యాన్ని కల్లాల్లో ఆరబెడుతున్నారు.మధ్యాహ్నం మూడుగంటల వరకు ఎండవేడిమికి ప్రజలు రైతులు ఉక్కిరిబిక్కిరి అవుతుండగా అనుకోకుండా ఉరుములు మెరుపులతో కూడిన గాలిదుమ్ముతోపాటు చిన్నపాటి వర్షం పడటంతో కల్లాల్లో ఆరబోసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు బరకాల కోసం రైతులు ఉరుకులు పరుగులు పెట్టారు.యాసంగి వరికోతలు ముమ్మరంగా కొనసాగుతున్న తరుణంలో కురిసిన అకాల వర్షానికి అన్నదాతలు కుదేలవుతున్నారు.వాతావరణం చల్లబడటంతో ప్రజలు శాంతించారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణకవచాలంకరణ

*భద్రాచలం కల్చరల్,ప్రభాతవార్త:*

భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవస్థానంలో స్వామివారికి శుక్రవారం స్వర్ణకవచా అలంకరణ నిర్వహించారు. ముందుగా ఆలయ తలుపులు తెరిచి స్వామివారి సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం ఆరాధన సేవా కాలం అభిషేకం నిత్య బలి హరణ తదితర నిత్య పూజా కార్యక్రమాలు యధావిధిగా జరిపారు. అనంతరం బేడా మండపంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై రామయ్య నిత్య కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయానికి అనుబంధమైన మహాలక్ష్మి అమ్మవారికి, ఆంజనేయస్వామివారికి కూడా స్వర్ణ కవచాలతో అలంకారం చేసారు.

# భగీరథ లీకేజీతో భారీగా నీటి వృథా!

**-లీకేజీ నీటిదాటికి కుప్పకూలిన ఇంటిగోడలు**

**-పలు ఇళ్లు పాక్షికంగా ధ్వంసం**

*ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:*

ఇల్లెందు పట్టణంలో మిషన్ భగీరథ పైప్‌లైన్‌ల లీకేజీల పర్వం కొనసాగుతూనే ఉంది. మరమ్మత్తుల పేరుతో రిపేర్లు చేస్తున్నప్పటికీ మళ్లీ ఏదో ఒక చోట లీకేజీల పర్వం కొనసాగుతూనే ఉంది. పైప్ లైన్ ఏర్పాటు సమయంలో సరైన జాగ్రత్తలు పాటించకపోవడం వల్లే ఈ పైప్ లైన్ లీకేజీల పరంపర కొనసాగుతూ ఉందని పట్టణ ప్రజలో వాపోతున్నారు. ఇప్పటికే మిషన్ భగీరథ పైప్‌లైన్ పనులు పూర్తి చేసి ఇల్లెందు పట్టణ ప్రజలకు నీటి సరఫరాను పూర్తి చేయాల్సి ఉన్నప్పటికీ ఈ లీకేజీల కారణంగా ఆలస్యమవుతూ వస్తున్నాయని మిషన్ భగీరథ అధికారులే చెప్పుకొస్తుండటం గమనార్హం. ఇదిలా ఉంటే శుక్రవారం ఇల్లెందు పట్టణంలోని కోర్టు





సమీపంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్ భారీగే లీకేజీకి గురవ్వడంతో నీరు ఒక్కసారిగా ఎగిసిపడింది. ప్రధాన పైప్‌లైన్ కావడంతో అధిక ప్రెషర్‌తో నీరు పైకి ఎగిసిపడుతూ పక్కనే ఉన్న ఇళ్లపైకి తన ప్రవాహదాటిని చూపించింది. ఇంకేముంది నీటి ప్రవాహానికి పైప్‌లైన్ పక్కనే ఉన్న ఓ ఇంటిగోడ ఒక్కసారిగా కుప్పకూలింది. భారీ శబ్దంతో గోడనెలవాలడంతో ఆ ఇంటికుటుంబ సభ్యులు లభోదిబోమంటున్నారు. అంతే కాదు పైప్‌లైన్ లీకేజీతో భారీగా నీరు వృథాగా రహదారిపై ఏరులై పారింది. సుమారు గంటసేపు నీటిని అదుపుచేసే అవకాశం లేకపోవడంతో నీరంతా నేలపాలైందని ఆ ప్రాంత ప్రజలు పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే ఎగిసిపడుతున్న పైప్‌లైన్ లీకేజీ వాటర్ ఫౌంటెన్‌ను తలపిస్తున్న సమయంలో ఆ మార్గాన పోయే ప్రజలు, ఆ ప్రాంత ప్రజలు సెల్ఫీలు తీసుకుంటూ ముచ్చటపడ్డారు. నీటి ప్రవాహదాటికి దెబ్బతిన్ని ఇంటిని కౌన్సిలర్లు తార, అంకెపాక నవీన్‌లు పరిశీలించారు. వెంటనే మిషన్ భగీరథ అధికారులకు సమాచారం అందించారు. ఏది ఏమైనా పట్టణంలో మిషన్ భగీరథ పైప్‌లైన్‌ల లీకేజీలకు సంబందిత శాఖ అధికారులు చెక్‌పెడతారో లేక ఇలా లీకేజీల పరంపరను కొనసాగిస్తారో చూడాల్సి ఉందని ప్రజలు



పేర్కొంటున్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ఇంటింటికి నీటిని సరఫరా చేసేందుకు ప్రారంభించిన పథకం ఆదిలోనే హంసపాదం అన్నచందాన నడుస్తుంటే భవిష్యత్తులో ఎటువంటి సమస్యలను ఎదుర్కొనాల్సిన దుస్థితి వస్తుందో చూడాలి మరి.

# వేసవిలో విద్యుత్ వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరా

**-విద్యుత్ సిబ్బంది పనుల విషయంలో సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలి**

**-ప్రమాదాలపై ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలి**

**-సబ్‌స్టేషన్ ను తనిఖీ చేసిన విద్యుత్ ఉన్నతాధికారులు**

*మహాముత్తారం, మే 3, ప్రభాతవార్త*

వేసవిలో పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కు అనుగుణంగా వినియోగదారులకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని 33/11 కేవీ మహాముత్తారం సబ్‌స్టేషన్ నీ నోడల్ ఆఫీసర్ బి.బీకాం సింగ్ జీఎం కమర్షియల్ మరియు భూపాలపల్లి జిల్లా సూపరింటెండ్ ఇంజనీర్ బి.మల్చూర్ నాయక్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా 5 ఎంవిఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ ఓవర్ లోడ్ అయితే దీనికోసం అదనంగా ఇక్కడ మరో 5ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్‌ను మంజూరు చేసినట్టుగా తెలిపారు. దీని యొక్క పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. దానితోపాటు మరోక ఎల్.వి మరియు రెండు ఫీడర్ బ్రేకర్లను ఏర్పాటు చేయాలని పవర్ ట్రాన్స్ఫార్మర్ భవిష్యత్తులో కాలిపోకుండా



ఉండడం కోసం డబుల్ ఎర్తింగ్ చేయాలని తెలిపారు. అదనపు 5ఎంవీఏ పవర్ ట్రాన్స్ఫార్మర్ పెట్టేవరకు వినియోగదారులకు ఎటువంటి సమస్య రాకుండా తాత్కలికంగా కొంత లోడును 33/11 కాటారం సబ్‌స్టేషన్ నుండి సరఫరా చేయడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సబ్‌స్టేషన్ కింద ఉన్న నిమ్మగూడెం, యామన్‌పల్లి, మాదారం మరియు కొర్లకుంట గ్రామాలలో వదులుగా ఉన్న లైన్లలో 137 మిడిల్ పోల్స్ వేశారు. 184 పాడైపోయిన పోల్స్ ని మార్చారు. 9.2 కె ఎం పాడైపోయిన పాత కండక్టర్ ని తీసివేసి కొత్త కండక్టర్ వేశారు. వినియోగదారులకు ఓవర్ లోడ్ సమస్య రాకుండా గ్రామంలో మూడు 15కెవి ఏ ట్రాన్స్ఫార్మర్లను, ఒకటి 100 మరియు ఒకటి 63కెవి ఏ ట్రాన్స్ఫార్మర్లను ఏర్పాటు చేశారు. మిగిలిన పనులను కూడా ఈ నెల రోజులలో పూర్తి చేయాలని తెలిపారు. దీనివలన వినియోగదారులకు విద్యుత్ అంతరాయం తగ్గుతుందని తెలిపారు. దీనివలన వినియోగదారులకు విద్యుత్ అంతరాయం తగ్గుతుందని తెలిపారు. అదేవిధంగా ములుగుపల్లి లో పాడైపోయిన 9.2కె కేబులను వెంటనే మార్చాలన్నారు. విద్యుత్ భద్రత వారోత్సవాలు గురించి మాట్లాడుతూ...విద్యుతల్ సిబ్బంది వారు పనిచేసేటప్పుడు ఖచ్చితంగా సేఫ్టీ జాగ్రత్తలు తీసుకోవాలని, అదేవిధంగా వినియోగదారులకు విద్యుత్ వాడకము మరియు ప్రమాదాలపై అవగాహన ఏర్పడేలా కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. విద్యుత్ సంస్థని ప్రమాద రహిత సంస్థగా మార్చాలని కోరారు. అలాగే విద్యుత్తు లైన్లో కంట్రోల్ ఏబిస్విచ్ లు ఏర్పాటు చేయాలని, వాటి వల్ల లైన్లో ఏమైనా బ్రేక్ డౌన్ జరిగినప్పుడు త్వరగా గుర్తించడమే కాకుండా వినియోగదారులకు తక్కువ సమయంలో విద్యుత్ ను పునరుద్దరించవచ్చునని తెలియజేశారు. సమస్త విద్యుత్ సిబ్బంది క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంది వినియోగదారులకు నిరంతర సేవలు అందించాలని ఎట్టి పరిస్థితుల్లో విద్యుత్ సరఫరలో అంతరాయం రాకుండా చూడాలని ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డివిజన్ ఇంజనీరింగ్ డి. నాగరాజు, ఏడిఈడి. నాగరాజు, కె. పవన్ కుమార్ మరియు ఏఈ డి. శ్రీనివాస్, వి. కొమురయ్య, ఇతర విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.




## ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

### ఉపాధి కూలీలకు రోజుకు రూ.750 చెల్లించాలి



*ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త3:*

మండుటేండల్లో ఉపాధి పనులు చేస్తున్న కూలీలకు రోజువారి కూలీ రూ.750లు చెల్లించాలని ఎన్డీ,అనుబంధ ఇఫ్టూ,ఏఐకేఎంఎస్ సంఘం బాధ్యులుప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగ శుక్రవారం అసంఘం బాద్యులు తుపాకుల నాగేశ్వరరావు,సారంగపాణిలు మాట్లాడుతూ,చాలిచాలని వేతనంతోవెట్టిచాకిరి చేస్తున్నర్నారు.కూలీలకు ప్రమాద బీమా వర్తింప చేయాలని,పనుల వద్ద మరణిస్తే రూ.50లక్షలు ఏక్సిగ్రేషియా చెల్లించాలని,పని ప్రాంతంలోనీటి,వైద్య సదుపాయం అందుబాటులో ఉంచాలని,మజ్జిగ,ఓఆర్ఎస్ పాక్కెట్లు ఇవ్వాలన్నారు.ప్రతి కూలీకి 200ల పనిదినాలు కలిపించాలన్నారు.అనంతరంసమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓకు అందజేశారు.ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు,మాలు,లాలు,నాగేశ్వరరావు,సంతు పాల్గొన్నారు.

### బలరామ్‌నాయక్ గెలుపుకు



### ముస్లీంలు కృషి చేయాలి

*ఇల్లందు,అర్బన్,మే, ప్రబాతవార్త3:*

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మహబుబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేస్తున్న పోరిక బలరామ్ నాయక్ గెలుపుకోసం ప్రతి ఒక్క ముస్లీం ఓటరుకృషి చేయాలని ముస్లీం మతపెద్దలు పిలుపునిచ్చారు.శుక్రవారం అయిత కాంప్లెక్స్ నిర్వహించిన ముఖ్య సమావేశంలో పలువురు పాల్గొని మట్లాడుతూ,దేశంలో అన్ని వర్గల ప్రజలు అన్నదమ్ములా జీవించాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాద్యమన్నారు.ముస్లీం అభివృద్దికి కాంగ్రెస్ ప్రభత్వుం కృష్టి చేసిన విషయన్ని ఈ సందర్భంగ గుర్తు చేశారు.భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందన్నారు.

### సింగరేణి కార్మికుడు అనుమానాస్పద మృతి....?

*భూపాలపల్లి రూరల్, మే 3, ప్రభాతవార్త*



భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని జంగేడు గ్రామానికి చెందిన తరాల సురేష్ (31) అనే సింగరేణి కార్మికుడు భూపాలపల్లి రూరల్ గ్రామమైన గొల్ల బుద్దారం లో అనుమానాస్పదంగా మృతి చెందాడు. అతని మృతి పై కుటుంబ సభ్యులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం వంద పడకల ఆసుపత్రికి తరలించి భూపాలపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ చేస్తున్నారు.

## విజయవంతంగా ముగిసిన ఉచిత వైద్య శిబిరాలు: కార్పొరేటర్ దామోదర్ యాదవ్

**- వైద్యసేవందించి ప్రజల మన్నలను పొందిన సంరక్ష హాస్పిటల్**

**- 23 ప్రాంతాల్లో 23 ఉచిత డయాబెటిక్ శిబిరాలు**

**- ఉమ్మడి వరంగల్ ప్రజలకు మరిన్ని సేవలు అధిస్తాం**

**- సంరక్ష హాస్పిటల్ వైస్ చైర్మన్ డా.కాసర్ల తిరుపతి రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ డా. దిడ్డి శ్రవణ్ కుమార్, మెడికల్ డైరెక్టర్ డా॥ అజిత్ మహమ్మద్**



*వరంగల్ కలెక్టరేట్, మే 3, ప్రభాతవార్త:* వరంగల్ నగర ప్రజలకు సంరక్ష సూపర్ స్పెషాలిటీ యాజమాన్యం అందిస్తున్న ఉచిత వైద్య సేవలు మారువలేనివని కార్పొరేటర్ దామోదర్ యాదవ్, నళిగంటి రత్నమాల, మండల పరిశురాములు అన్నారు. సంరక్ష హాస్పిటల్ వారు వరంగల్ నగర ప్రజల ఆరోగ్యం పై శ్రద్ధ చూపి 23 ప్రాంతాల్లో 23 ఉచిత డయాబెటిక్ శిబిరాలు నిర్వహించడం ఇచ్చినందుకు వారిని అభినందిస్తున్నామని అన్నారు. శుక్రవారం 23వ ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ శిబిరం ఖిలా వరంగల్ పడమర కోటలోని తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర చివరి రోజు ఉచిత డయాబెటిక్ శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా స్థానిక కార్పొరేటర్ దామోదర్ యాదవ్, నళిగంటి రత్నమాల, మండల పరిశురాములు పాల్గొన్నారు. అనంతరం ఉచిత వైద్య శిబిరంలో ముఖ్య అతిథులు కూడా ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ రోజు ఉచిత వైద్య శిబిరం చివరి రోజు కావడంతో మొదటి విడుతలో 23 ప్రాంతాల్లో 23 ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ క్యాంపులు విజయవంతంగా ముగిసినవి. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజల వవద్దకు మరిన్ని వైద్య సేవలు అందిస్తామని, ఉన్నత ప్రమాణాలతో అందరికి అందుబాటులో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తామని సంరక్ష హాస్పిటల్ వైస్ చైర్మన్ డాక్టర్ దిడ్డి శ్రవణ్ కుమార్, మెడికల్ డైరెక్టర్ ప్రముఖ డయాబెటిస్ స్పెషలిస్ట్ సీనియర్ ఫిజిసియన్ డాక్టర్ అజిత్ మహమ్మద్ డైరెక్టర్ డాక్టర్ పోలా నటరాజ్ తెలిపారు. అనంతరం ముఖ్య అతిథులు మాట్లాడుతూ..సంరక్ష హాస్పిటల్ ఉచిత వైద్య సేవలు ఆరోగ్యశ్రీ వైద్య సేవలు, హాస్పిటల్ వైద్య సేవలు బాగున్నాయని స్థానిక కార్పొరేటర్ దామోదర్ యాదవ్, అతిధిలు నలిగంటి రత్నమాల, మండల పరుశరాములు తెలిపారు. గత నెలన్నర రోజులలో మొదటి విడతగా 23 ఉచిత క్యాంపులు నిర్వహించడం చాలా సంతోషంగా వుందని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. అనంతరం ప్రజలు ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న వారికి ప్రముఖ డయాబెటిస్ స్పె షలిస్ట్ సీనియర్ ఫిజిషియన్ డాక్టర్ అజిత్ మహమ్మద్ వైద్య పరీక్షలు నిర్వహించి మాట్లాడుతూ...సమ సమాజంలో ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలని, ఎవరు కూడా షుగర్ వ్యాధిన పడకుండా తగు జాగ్రత్తలు వహించి వ్యాధిన పడకుండా తగు జాగ్రత్తలు వహించి ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. మారుతున్న కాలాన్ని కనుగుణంగా ఆహారపు అలవాట్లు కూడా మారుతున్నాయని, ఆ ఆహారపు అలబాట్ల వల్ల తీసుకునే ఆహారం వల్ల చాలామంది షుగర్ వ్యాధి బారిన పుడుతున్నారని సూచించారు. అదేవిధంగా రోజువారీగా తీసుకునే ఆహారం అనంతరం వ్యాయామాలు యోగాలు చేయకపోవడంతో మన శరీరంలోని కొద్ది కొద్దిగా దెబ్బతింటాయని, అలా షుగర్ వ్యాధిన పడే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయని అందుకు ప్రతి ఒక్కరూ ఆహారపు అలవాట్లను మార్చుకొని ప్రతిరోజు వ్యాయామం యోగా లాంటి చేయాలని తెలిపారు. ప్రతిరోజు నాణ్యతతో కూడిన ఆహారం తీసుకొని వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. చివరిరోజు కావడంతో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నారని తెలిపారు. ఈ క్యాంప్‌లో 136 మందికి ఉచితంగా రక్త పరీక్షలు వైద్య సేవలందించారు. అందులో 35 మందికి మధుమేహం, రక్తపోటును గుర్తించి వారికి హాస్పిటల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచితంగా మందులు కూడా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంరక్ష హాస్పిటల్ సిబ్బంది రవి కిరణ్, సురేష్, సృజన్, సారిక, రమాదేవి, సుమలత, స్వర్ణలత, రాజకుమార్, అశోక్, రాజు, రమేష్‌తోపాటు స్థానికులు గూడూరు దయాకర్, సారంగపాణి, శ్రీనివాస్, భవాని తదితరులు పాల్గొని వైద్య శిబిరంలో సేవలందించారు.

## ఉద్యమ నేతలకు రాజకీయంగా అవకాశం ఇవ్వాలి

**ఇకనైనా ఉద్యమకారులను గుర్తించాలి**

**మాజీ సిఎంకు అర్హత పత్రం అందజేసిన ఉద్యమ నేత నీలం రాజ్‌కిశోర్**

*పోచమ్మ మైదాన్, మే 03 ప్రభాతవార్త*

తెలంగాణ ఉద్యమం తర్వాత రాజకీయ పార్టీగా ఆవిర్భవించిన టిఆర్ఎస్ పార్టీలో ఉద్యమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ నేతలకు, ఉద్యమ కారులకు సరైన గౌరవం దక్కడం లేదన్న విమర్శలు నేటికీ ఉన్నాయి. అంతేకాకుండా రాజకీయంగా వారికి ఎటువంటి పదవులు దక్కడం లేదనేది వారి వాదన ఈ క్రమంలోనే తెలంగాణ ఉద్యమంలో తన విద్యార్థి దశ నుంచి ఉద్యమంలో పాల్గొన్న ఓరుగల్లు ఉద్యమ నేత నీలం రాజ్‌కిశోర్ 2001 నుంచి పార్టీలో పని చేస్తున్నా ఇప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీలో ఏ అవకాశం రాలేదని స్థానిక నాయకులు కూడా అవకాశం ఇప్పించేందుకు ఎటువంటి చొరవ చూపకపోవడంతో ఇటీవల మాజీ సిఎం కేసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి తన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ఉద్యమంలో తాను విద్యార్థి నాయకుడిగా, ఉద్యమ కారుడిగా క్రీయాశీలక పోరాటాల చరిత్ర ఉందన్నారు. మిలియన్ మార్చ్, మహబూబాబాద్ కాలునపలు, రాయినిగడూఎం సాగరహారం, లాంటి మచ్చుతునకులుగా చెప్పారు. ప్రస్తుతం బిఆర్ఎస్ తరుపున తాను ప్రతి ఎన్నికల్లో ఎంతో నిస్వార్ధంగా పని చేశానని చెప్పారు. ఇప్పటి వరకు ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ల స్థానాన్ని 2007 నుంచఇ మొన్నటి వరకు ఓసి సామాజిక వర్గానికే కేటాయించారని ఈ సారి మాత్రం బిసి బిడ్డకు విద్యార్థి ఉద్యమకారుడిని ఆయన నాకు అవకాశం ఇవ్వాలని కోరారు. తనకు టిక్కెట్ ఇస్తే ఉద్యమకారులకు విద్యార్థి నాయకులకు పార్టీలో ఎప్పటికైనా సముచిత స్థానం దక్కుతుందని భరోసా కల్పించినట్టు అవుతుందని తెలంగాణ ఉద్యమం మొదటి నుంచి టిఆర్ఎస్‌లో ఉండి ఉద్యమంలో చురుగ్గా పాల్గొని పూర్తి అర్హత కలవాడిని కాబట్టి తనక ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వాలని కోరుకున్నట్టు తెలిపారు.



## మండల పరిషత్ సమావేశం

*మణుగూరు, ప్రభాతవార్త, మే 3 :*



మణు గూరు మండల ప్రజాప రిషత్ కార్యాల యంలో ప్రజా పరిష త్ సమావే శాన్ని శుక్రవారం నిర్వహించారు. తొలుత ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన పగిడేరు ఎంపిటీసీ సభ్యురాలు కుంజా కృష్ణకుమారికి సంతాపం తెలిపి మౌనం పాటించారు. అనంతరం పార్లమెంటు ఎన్నికల కోడ్ ఉన్నందున పలు శాఖలకు సంబంధించి చర్చ జరగకుండానే వాయిదా పడ్డట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణకు సమిష్టిగా కృషి చేయాలి

*ధర్మపురి,ప్రభాతవార్త :*

రానున్న పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కోసం సంబంధిత అధికారులు,సిబ్బంది సమిష్టిగా కృషి చేయాలని పార్లమెంట్ అదనపు ఎన్నికల అధికారి దివాకర్ అన్నారు.ధర్మపురి మండల కేంద్రంలో శుక్రవారం పివోలకు,ఎపివోలకు ఈవిఎంలపై శిక్షణ తరగతులను నిర్వహించారు.అదనపు ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో 475 మంది పివోలకు,ఎపిఓలకు శిక్షణ తరగతులు నిర్వహించారు.పోలింగ్ కేంద్రాలలో బ్యాలెట్ కంట్రోల్ యూనిట్లను,వివి ప్యాట్లను అమర్చడం,మార్చడం మాక్ పోలింగ్‌తోపాటు తదితర అంశాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ చైతన్య తోపాటు వివిధ మండలాల తహశీల్దార్లు ,మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.




**అశ్వారావుపేట, దమ్మపేట, అన్నపురెడ్డిపల్లి**

## 10జిపిఎ సాధించిన విద్యార్థులకు సన్మానం



*అశ్వారావుపేట రూరల్, మే 3 ప్రభాతవార్త:*

10వ తరగతి పరీక్షా ఫలితాలలో అశ్వారావుపేటకు చెందిన ముగ్గురు విద్యార్థినిలు 10కి 10 గ్రేడ్ పాయింట్‌లు సాధించారు. ఈ ముగ్గురిని స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి శుక్రవారం ఘనంగా సత్కరించారు. స్థానిక గౌతమి స్కూల్‌కు చెందిన మానేపల్లి ప్రీతిక ప్రిన్సెస్ తండ్రి శ్యామ్, సూర్య స్కూల్‌కు చెందిన ఎస్‌కె షీమా కౌర్ తండ్రి కలీల్ భాష, జవహార్ స్కూల్‌కు చెందిన కె పల్లవి తండ్రి నారాయణరావులను మరియు పాఠశాలల ప్రధానోపాధ్యాయులను శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహించి మీ పాఠశాలకు, మీ తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యుఎస్ ప్రకాషరావు, సంకా ప్రసాద్, జుజ్జూరపు శ్రీరామమూర్తి, ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్, చలపతిరావు, రాంబాబు పాల్గొన్నారు.

## హోమ్ ఓటింగ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

*అశ్వారావుపేట రూరల్, మే 3 ప్రభాతవార్త:*

నేటి నుండి ఈనెల 6వ తేదీ వరకూ జరుగు హోమ్ ఓటింగ్ ప్రక్రియను అర్హులైన ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎన్నికల సమాయ రిటర్నింగ్ అధికారి వేణుగోపాల్ తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ దివ్యాంగులకు, 85 సంవత్సరాలు దాటిన వయో వృద్ధులకు ఇంటివద్దనే ఓటు హక్కు వినియోగించుకునే వెసులుబాటు కల్పించిందని ఇందులో భాగంగా అశ్వారావుపేట నియోజవకర్గంలో మొత్తం 172 కాగా వీరిలో దివ్యాంగులు 91, వృద్ధులు 81 మంది ఓటు హ క్కును వినియోగించుకోనున్నారని తెలిపారు.

## వ్యక్తికి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలింపు

*దమ్మపేట, మే 3 ప్రభాతవార్త:*



ముకుందాపురం గ్రామానికి చెందిన వ్యక్తిని మోరుగైన వైద్యం కోసం అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ సహకారంతో ఖమ్మం తరలించడం జరిగింది. ముకుందాపురం గ్రామా నికి చెందిన కోర్స తిరుపతిరావు వెన్నుపూస సమస్యతో కదలలేని స్థితిలో ఉన్న నేపథ్యంలో ఖమ్మం హాస్పిటల్ డాక్టర్స్‌తో మాట్లాడిన జారె ఆదినారాయణ ఆయను చికిత్స కోసం ఖమ్మం తరలింప చేశారు.

## డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలి

*నర్సంపేట, ప్రభాతవార్త :*

కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేయాలని ఏబీఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల సురేష్ డిమాండ్ చేశారు. కేయూ పరిధిలోని డిగ్రీ 2,4,6 సెమిస్టర్ పరీక్షలు ఈ నెల 6 నుంచి 16వ తేదీ వరకు నిర్వహించనున్నారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎండ మండిపోతున్న దృష్ట్యా ఉస్మానియా యూనివర్సిటీ అన్ని సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేశారని, అదే విధంగా కేయూ పరిధిలో పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. కాకతీయ యూనివర్సిటీ వీసీ పరీక్షలు వాయిదా వేసి విద్యార్థులను ఎండ తీవ్రత నుంచి కాపాడాలని ప్రశాంత్, వినయ్, రాజు, రఘు, రమేష్, ఉదయ్, కార్తిక్, ప్రసాద్ కోరారు.

## టీడీపీ నేత రమేష్ నాయుడు మృతి

*కారేపల్లి, మే 3, ప్రభాతవార్త :*



తెలుగుదేశం పార్టీ వీరాభిమాని, సీనియర్ నాయకులు కంచి రమేష్ నాయుడు (54) శుక్రవారం సాయంత్రం చికిత్స పొందుతూ మృతి చెందారు. గత కొన్ని నెలల క్రితం హార్ట్ స్ట్రోక్ తో హాస్పిటల్‌లో చేరి తిరిగి తెదేపా కార్యకలాపాలలో చురుకుగా పాల్గొన్నారు. గురువారం సాయంత్రం సమయంలో ఆయాసం రావడంతో బంధువులు ఖమ్మంలోని కాకతీయ హాస్పిటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం సమయంలో మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు తరుణ్‌సాయి, వరప్రసాద్ కలరు. కంచి రమేష్ నాయుడు మరణ వార్తతో కారేపల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి. తెలుగుదేశం పార్టీ జెండా పట్టిన నాటి నుంచి నేటి వరకు తన గుండెల్లో తెదేపా జెండా చెరగని ముద్రలా నిలిచించనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. కంచి రమేష్ నాయకుడు మృతి చెందడంతో పలువురు తెదేపా నాయకులు ప్రగాడ సానుభూతిని తెలుపుతూ శ్రద్ధాంజలి ఘటించారు.

## యువతిని వేధించిన కేసులో 6నెలలు జైలుశిక్ష

*ఖమ్మంలీగల్, మే 3, ప్రభాతవార్త:*

కొణిజర్ల మండలం బోడియా తండాకు చెందిన గుగులోత్ భవన్‌కుమార్(30)కు యువతిని వేదించిన కేసులో 6నెలలు జైలు శిక్షతో పాటు 5వేల రూపాయలు జరిమానా విధిస్తూ ఖమ్మం మూడవ అదనపు ప్రధమశ్రేణి కోర్టు న్యాయమూర్తి వినుకొండ మాధవి శుక్రవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు కొణిజర్ల మండలం బోడియా తండాకు చెందిన యువతిని పెళ్లి చేసుకోమని వేదిస్తున్నాడని మే17,2019న కొణిజర్ల పోలీసులకు ఫిర్యాదు చేయగా నిందితునిపై కేసు నమోదు చేసి నిందితుడిని ఆరెస్ట్ చేసి కేసును విచారించి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. అట్టి కేసును విచారించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో పైవిధంగా శిక్ష విదిస్తూ తీర్పు చెప్పారు. ప్రాసిక్యూషన్ తరుపున అదనపు ప్రాసిక్యూటర్ జి.రాహుల్ వాదించారు.

## చికిత్స పొందుతూ మహిళ మృతి

*కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:*

చికిత్స పొందుతూ మహిళ మృతి చెందిన సంఘటన కామేపల్లి మండలం లాల్యాతండాలో చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు... ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ కథనం మేరకు ఇలా ఉన్నాయి....బాదావత్ లక్ష్మీ (61) గత 10ఏళ్ళుగా అనారోగ్యంతో బాధపడుతుంది.కడుపు నొప్పి తీవ్రంగా రావడంతో అట్టి బాధను భరించలేక గత నెల 28న రాత్రి ఎలుకల పేస్టు తిని ఆత్మహాత్యకి పాల్పడింది.దీంతో కుటుంబీకులు చికిత్స నిమిత్తం ఖమ్మం వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.మృతురాలి భర్త సోమ్లా సంఘటన వివరాలను పేర్కొంటూ స్ధానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ శుక్రవారం పేర్కొన్నారు.

## హోం ఓటింగ్ ప్రక్రియ పూర్తి

*పినపాక, మే 03, ప్రభాతవార్త*



ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వృద్దులు, వికలాంగులను ముందుగానే గుర్తించి వారి ఇంటి వద్దనుంచే ఓటు వేసే ప్రక్రియను ఎన్నికల అధికారులు శుక్రవారం పూర్తి చేసినట్లు తహసీల్దార్ సూర్యనారాయణ తెలిపారు. ఈసందర్భంగా మండల పరిధిలోని వృద్ధులు, వికలాంగులు ఇంటివద్ద నుంచే ఓటు వేసే అవకాశం కోసం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ముందుగా హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకోగా ఎన్నికలకు సంబంధించిన అధికారులకు శుక్రవారం హోం ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న ఓటర్ల ఇంటి వద్దకే వెళ్లి ఓటింగ్ కోసం దరఖాస్తు చేసుకున్న ఓటర్ల ఇంటి వద్దకే వెళ్లి ఓటింగ్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని తహసీల్దార్ సూర్యనారాయణ తెలిపారు. హోం ఓటింగ్ ప్రక్రియ నిమిత్తం మండల వ్యాప్తంగా ఎన్నికల అధికారులు రెండు బృందాలుగా ఏర్పడగా ఒక్కో బృందంలో పోలింగ్ అధికారులతో పాటు వీడియో చిత్రీకరణ బృందం సైతం క్షేతస్థాయిలో పాల్గొన్నారు. మొత్తం హోం ఓటింగ్‌కే 13 మంది ఓటర్లు దరఖాస్తు చేసుకోగా 12 మంది వినియోగించుకున్నారని దరఖాస్తు చేసుకున్న వారిలో ఒకరు మరణించినట్టుగా తహసీల్దార్ సూర్య నారాయణ తెలిపారు. ఈకార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ బాలకృష్ణ, వీరభద్రం, ఏపిఓ జ్యోతి, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, రెవెన్యూ సిబ్బంది, స్థానిక బిఎల్‌ఓలు పాల్గొన్నారు.

## సాయినాధుని ఆలయంలో 25వ వార్షికోత్సవ వేడుకలు



*కారేపల్లి, మే 3, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన కారేపల్లి బీసీకాలనీలో గల సాయిబాబా ఆలయంలో మూడు రోజులపాటు సాయినాథ స్వామి వారి 25వ వార్షికోత్సవాలు జరగనున్నట్లు సాయిబాబా భక్త మండలి సభ్యులు తెలిపారు మే నెల 10వ తేదీన ప్రారంభమై 12వ తేదీ వరకు మూడురోజుల పాటు జరిగే వార్షికోత్సవాల ఆహ్వాన పత్రికను శుక్రవారం బాబా ఆలయంలో భక్తులు ఆవిష్కరించారు. మొది రోజైనా శుక్రవారం మంగళ తోరణం కట్టుట, గణపతి పూజ, పుణ్యాహవాచనం, రక్షా బంధనం, దీక్షాధారణ, ఋత్విక్ వరణ, పంచగవ్యప్రాసన, మృత్సంగ్రహణం, అంకురారోపణ, అఖండ దీపస్థాపన వంటి కార్యక్రమాలతో వార్షికోత్సవాలు ప్రారంభమవుతాయని అన్నారు. ఈ వార్షికోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, స్వామి వారి తీర్ధన ప్రసాదములు స్వీకరించి, ఆ సాయినాధుని కృపకు పాత్రులు కావలసిందిగా భక్త మండలి సభ్యులు కోరారు.

## కాంగ్రెస్‌లో చేరిన బి ఆర్ఎస్ నేత



*కారేపల్లి, మే 3, ప్రభాతవార్త :*

బి ఆర్ ఎస్ సీనియర్ నేత ప్రముఖ న్యాయవాది నరసింగ శ్రీనివాసరావు వైరా వశాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు వైరా క్యాంప్ కార్యాలయంలో లో ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కత్తి పార్టీలో కి ఆహ్వానించారు టి ఆర్ ఎస్ పార్టీలో ప్రముఖ నాయకుడిగా పేరు పొంది పొందిన శ్రీనివాస్ ఇటీవల మండలంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల్లో టిఆర్ఎస్ ను విడనాడి కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గు చూపారు ఈ కార్యక్రమంలో దుగ్గినేని శ్రీనివాసరావు బానోతు రామ్మూర్తి నాయక్ అడ్డగోడ ఐలయ్య కే నాగేశ్వరరావు బద్దులాల్ ధారావత్ వినోద్ నాయక్ కడియాల సుధాకర్ మాజీ సర్పంచ్ అత్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు గాంధీ నగరం రైల్వే గేటుకు మరమ్మతులు వయా కారేపల్లి ద్వారా వాహనాలు మళ్లింపు



*కారేపల్లి, మే 3, ప్రభాతవార్త :*

సింగరేణి మండల పరిధిలోని ఖమ్మం ఇల్లందు ప్రధాన రహదారి మార్గంలో గల గాంధీ పురం రైల్వే స్టేషన్లో మరమ్మత్తులు దృష్ట్యా వాహనాలను వయా కారేపల్లి ద్వారా మళ్లించనున్నారు శనివారం నుండి ఈ నెల 10వ తేదీ వరకు గేట్లకు మరమ్మతులు కారణంగా మూసేస్తున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ రహదారిలో ప్రయాణించే వాహనదారులు కారేపల్లి క్రాస్ రోడ్డు ద్వారా కారేపల్లి ఇల్లందు ఖమ్మం రహదారిలో ప్రయాణించాలని కోరారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

## హోమ్ ఓటింగ్ వినియోగించుకున్న వృద్ధులు



*కారేపల్లి, మే 3,, ప్రభాతవార్త :*

కేంద్ర ఎన్నికల సంఘం లో కసభ ఎన్నికల్లో మొదటి సారిగా ప్రవేశపెట్టిన ఇంటి నుంచే ఓటు హక్కును వినియోగించుకునే ప్రక్రియ తెలంగాణలో శుక్రవారం నుంచి ప్రారంభమైంది సింగరేణి మండలంలో 297 మంది హోమ్ ఓటింగ్ను వినియోగించుకోనున్నారు. 85 సంవత్సరాలు పై పడిన వృధ్ధులు, 40 శాతానికి మించి వైకల్యం ఉన్న దివ్యాంగులు ఈ విధానంలో తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఇప్పటికే ఇంటి నుంచి ఓటు వేసేందుకు నమోదు చేసుకున్న అర్హులైన ఓటర్ల గుర్తించిన అధికారులు... కారేపల్లి మండల ఎమ్మార్వో సంపత్ కుమార్, ఎంపీడీవో సురేందర్ ఆధ్వర్యంలో రెండు రూట్ లను ఏర్పాటు చేశారు. మొదటి రూట్ సింగరేణి, సూర్య తండా, పోలంపల్లి కాగా రెండవ రూట్ లో విశ్వనాధపల్లి, వెంకిటియాతండా, గిద్దెవారి గూడెం గ్రామాలను ఎంచుకున్నారు. ఈ గ్రామాలలో గోప్యంగా, సురక్షితంగా, స్వేచ్ఛగా వృద్ధులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. బూత్ స్థాయి అధికారి ద్వారా ఏ రోజు వారి ఇంటికి వస్తారో సమాచారం అందిస్తారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ పంచాయతీల సెక్రటరీలు, మండల కార్యాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

## టిడిపి మైనారిటీ నేత యాకుబ్ అలీ కాంగ్రెస్‌లో చేరిక

*కారేపల్లి, మే 3,, ప్రభాతవార్త :*



టిడిపి సీనియర్ నేత మైనార్టీ నాయకుడు కారేపల్లి టౌన్ గ్రామ కమిటీ అధ్యక్షుడు యాకూబ్ అలీ వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు శుక్రవారం జరిగిన కారేపల్లి లో ఎమ్మెల్యే కాంగ్రెస్ కండువా కత్తి పార్టీలోకి ఆహ్వానించారు ఎన్నో సంవత్సరాలుగా టిడిపి పార్టీలో చనుకైనా కార్యకర్తగా పనిచేయడవతో పాటు పార్టీ క్రియాశీలక సభ్యత్వం కలిగి ఉన్న యాకూబ్ పార్టీ లో అనేక సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనారిటోల సంక్షేమం కోసం ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు కాంగ్రెస్ పార్టీలో చేరికకు దోహదం కలిగించాయన్నారు వైరా శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ గతంలో పరిచయాలు ఉండటంతో పాటు మైనార్టీ వర్గాలకు అండగా నిలబడతాడని నమ్మకం కలిగిందన్నారు పార్టీలో అందరి నాయకుల సహకారంతో ముందుకు వెళ్తానని తెలిపారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ముస్లిం మైనార్టీ వర్గాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి దరిచేరేలా ఎమ్మెల్యే కృషి చేస్తారని భావిస్తున్నట్టు తెలిపారు టిడిపి పార్టీలో తనకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

## గుర్తుతెలియని మృతదేహం లభ్యం
## ఆచూకీ తెలిసిన వారు సమాచారం ఇవ్వాలి
## సబ్ఇన్స్పెక్టర్ వెంకటప్పయ్య



పినపాక, మే 03, ప్రభాతవార్త

మండల పరిధిలోని దుగినేపల్లి గ్రామ శివారు ప్రాంతంలో గురువారం గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్టు స్థానిక ఎస్ఐ వెంకటప్పయ్య తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం మృతుడు ఐదఉ సంవత్సరాలుగా స్థానికంగా ఉంటూ కూలీ పనులు చేసుకుంటూ గురువారం గ్రామ శివారులో చనిపోయి ఉన్నాడని అన్నారు. సమాచారం అందుకున్న పోలీసులు మృదేహాన్ని మణుగూరు ప్రభుత్వ ఆస్పత్రి మార్చురిలో భద్రపరిచారు. మృతునికి సంబంధించిన వివరాలు పోలీసులు సేకరించగా అతని పేరు ఎర్రయ్య, వయస్సు సుమారు 40 సంవత్సరాలు అని, పసుపు రంగు టీషర్టు ధరించి ఉన్నాడని తెలిపారు. ఎడమచేతి ఉంగరపు వేలు సగమే ఉందని, నలుపు రంగు ఉన్నాడని తెలిపారు. మృతునికి సంబంధించిన పూర్తి వివరాలు తెలిసిన వారు ఏడూళ్లబయ్యారం పోలీసు వారిని సంప్రదించాలని ఫోను నెంబర్ ఎస్ఐ 8712682099, సిఐ 8712682097లకు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## విద్యుత్ భద్రత వారోత్సవాలపై అవగాహన



చంద్రుగొండ, మే 3 - ప్రభాతవార్త:

మండలంలోని చంద్రుగొండ సబ్ స్టేషన్‌లో విద్యుత్ భద్రత వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మూడవ రోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యుత్‌శాఖ ఎస్ఈ రమేష్ పాల్గొని మాట్లాడారు. విద్యుత్ సిబ్బంది లైన్లలో పనిచేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అజాగ్రత్తగా ఉంటే ప్రమాదాలు జరుగుతాయన్నారు. సరైన రక్షణ సూత్రాలు పాటిస్తూ విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ యాసిన్, ఏడీఈ రూరల్, ఏడీఈ టెక్నికల్, ఏడీఈ ప్రిటెక్షన్ నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.

## అధిక దిగుబడి కోసం రైతులు భూసార పరీక్షలు చేయించుకోవాలి

ఎల్కతుర్తి ప్రభాతవార్త:

ఎల్కతుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామంలో డబ్ల్యూడబ్ల్యూఎఫ్ ఇండియా(బీసీఐ) ఆధ్వర్యంలో ఉత్తమ పత్తి యాజమాన్య నవక్రాంతి పథకంలో భాగంగా కేశవపూర్‌లో రైతు ఉత్పత్తిదారుల సంస్థ వారి ఆధ్వర్యంలో భూసార పరీక్షలు నిర్వహించడం జరిగిందని నిపుణులు తెలిపారు. రైతులు వెంటనే భూసార పరీక్షలు నిర్వహించుకొని నేల ఆరోగ్యస్థితి తెలుసుకోవడం కోసం, నేలలో ఉన్న నత్రజని, ఫాస్పరస్, పొటాషియం వంటి స్థూల పోషకాల సామర్థ్యం తెలుసుకొని వాటి ఫలితాలు పొందాలని శాస్త్రవేత్తలు బీసీఐ క్షేత్ర సిబ్బంది రఘు, మౌనిక, లత తెలిపారు. ఇన్చార్జి వంగ రఘు మాట్లాడుతూ.. రైతులు మోతాదులో పద్ధతులు పాటిస్తూ ఎరువులు వాడుకోవాలని తెలిపారు.

## వృద్ధుల కోసం హోం ఓటింగ్ ప్రారంభం



తల్లాడ, మే 3, ప్రభాతవార్త

పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా 85 సంవత్సరాలు వయస్సున్న వృద్ధుల కోసం హోం ఓటింగ్ కార్యక్రమం శుక్రవారం మండల పరిధిలోని మల్లారం, అన్నారుగూడెం గ్రామాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందే ఎంపిక చేసిన ఓటర్ల ఇంటి వద్దకు వెళ్ళి ఓటు వేయించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వి. రవికుమార్, ఎంపిడిఓ ఎం. చంద్రమౌళి, క్లస్టర్ అధికారులు కొండపల్లి శ్రీదేవి, ఎండి. తాజుద్దీన్, పిఆర్ ఎఈ అశోక్, ఎఎస్ఐ జేవీయర్, గిర్దావర్ యం. భాస్కర్, ఎలక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పది ఫలితాలలో లూర్దు మాత పాఠశాల విద్యార్థుల ప్రతిభ

తల్లాడ, మే 3, ప్రభాతవార్త

తెలంగాణ ఎస్ఎస్‌సి ఫలితాల్లో తల్లాడ మండలం నారాయణపురం గ్రామంలోగల లూర్దు పాఠశాల విద్యార్థులు 25 మంది పరీక్షలు వ్రాయగా నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి వసంత హర్షం వ్యక్తం చేశారు. 25 మంది విద్యార్థులలో 12 మంది విద్యార్థులు ఆర్. హారిక, వై. అన్వేష్‌రెడ్డి, టి. జ్యోతి, కె.వినీల, ఆర్. నాగసారిక, వి. నాగకృష్ణారెడ్డి, టి. అరవింద్, ఎస్. పార్థు ఎస్. అక్షయ్‌కుమార్, ఆర్. ప్రణయ్, ఎన్. స్పందనలు 9.7, 9.5, 9.3, 9.2, 9 పాయింట్లు సాధించి కార్పొరేట్ స్థాయి విద్యార్థులకు ఏ మాత్రం తీసిపోకుండా వివిధ సబ్జెక్టులలో అన్ని కలిపి చూస్తే 10 పాయింట్లు 50, 9 పాయింట్లు 48, 8.7 పాయింట్లు 35 సాధించి తమ సత్తా చాటడం అభినందనీయం అని హెచ్ఎం తెలిపారు. ఇంతటి ఘన విజయం సాధించుటకు అహర్నిశలు కృషిచేసే విద్యార్థుల ప్రతిభ సామర్థ్యాలను వెలికితీసి వెన్నంటే ఉండి ఎస్ఎస్‌సి ఫలితాల్లో విజయభేరి మ్రోగించుటకు తోడ్పడిన హెచ్ఎం దాసరి వసంత, కరస్పాండెంట్ మంజుల, ఉపాధ్యాయులను, విద్యార్థినీ విద్యార్థులను తల్లిదండ్రులు, పలువురు అభినందించారు.

## జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



పినపాక, మే 03, ప్రభాతవార్త

మండల పరిధిలోని తోగ్గూడెం గ్రామంలో పాయం వారి వంశస్తులు కులదైవం అయిన గడి కామరాజు స్వామి వారి ఆలయంలో జాతర అంగరంగ వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ఈ జాతర మహోత్సవ వేడుకల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రజలు సుఖశాంతులతో ఉండాలని కోరుకున్నట్టు ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండలాధ్యక్షులు రామనాథం, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.






సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, తల్లాడ, వేంసూర్

## గురుకులం విద్యార్థిని అభినందించిన కలెక్టర్ గౌతమ్



పెనుబల్లి, మే 3, ప్రభాతవార్త

పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన గురుకులం విద్యార్థినిని ఖమ్మం జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ అభినందించారు. మండల పరిధిలోని లంకపల్లి గ్రామంలోగల మహాత్మా జ్యోతిభా ఫూలే బాలికల గురుకుల పాఠశాలలో ఈ నెల 30న విడుదలైన పది ఫలితాల్లో తిరుమలశెట్టి కృష్ణ లహరి 10/10 జిపిఏ సాధించింది. ఈ సందర్భంగా ప్రభుత్వ గురుకులాల్లో 10 / 10 సాధించడం పట్ల ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను సన్మానించగా లంకపల్లి నుండి తిరుమలశెట్టి కృష్ణ లహరిని జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్ శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని కృష్ణ లహరి మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అవ్వడమే తన లక్ష్యమని తెలిపింది.

## నిఘా నీడలో నియామవళి

కల్లూరు, మే 3, ప్రభాతవార్త



పార్లమెంట్ ఎన్నికల సమయంలో ప్రవర్తన నియామవళిని పకడ్బంధీగా అమలుచేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం నిఘా వ్యవస్థను పటిష్ఠం చేసినట్లు కల్లూరు ఆర్డిఓ రాజేంద్ర తెలిపారు. ఎన్నికలను ప్రశాంతంగా పకడ్బంధీగా నిర్వహించేందుకు సాంకేతిక విధానాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. మద్యం, నగదు, మాదక ద్రవ్యాలు బహుమతులను పంపిణిని అడ్డుకునేందుకు పలు బృందాలను ఏర్పాటు చేసినట్లు, ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నాటి నుంచి నిఘా బృందాలు నిత్యం నియోజకవర్గంలో తిరుగుతున్నట్లు పర్యవేక్షణలు, తనిఖీలు చేస్తున్నట్లు ఆయన వివరించారు. నియోజకవర్గంలో ఐదు బృందాలు పోలీస్, రెవెన్యూ, సహకారం ఇతర శాఖలను కలిసి సహకారం తీసుకుంటున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ 6, స్టాటిక్ సర్వలెన్స్ 6, వీడియో సర్వే లెన్స్ 3, వీడియో ఫ్యూయింగ్1, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ 6, మూడు చెక్‌పోస్టులు గెజిటెడ్ అధికారులతో పాటు పోలీస్, వీడియో గ్రాఫర్ ఉంటారు. నియామవళి ఉల్లంఘన అభ్యర్థుల ప్రచారం ఖర్చులపై నిఘా పెట్టనున్నట్లు, నిఘా బృందాల వాహనాలకు రాష్ట్ర కార్యాలయానికి సాంకేతిక పరిజ్ఞానంతో వీటిని రూపొందించినంట్లు కల్లూరు ఆర్డీఓ వివరించారు. ఈ తనిఖీల బృందాలు నియోజకవర్గ పరిధిలోని తల్లాడ, కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి, వేంసూరు మండలాలలో అను నిత్యం ప్రతిక్షణం తిరుగుతూ ఉంటారని ఆయన పేర్కొన్నారు.

## నీటి సరఫరాను పునరుద్దరించిన భగీరథ శాఖ

కల్లూరు, మే 3, ప్రభాతవార్త



మిషన్ భగీరథ నీటి సరఫరాను అధికారులు పునరుద్దరించారు. గత రెండు రోజులుగా కల్లూరు మండలం, పుల్లయ్య బంజర్ వద్ద మిషన్ భగీరథ పైప్‌లైన్ పగిలిపోవడంతో ఆ శాఖ అధికారులు త్వరితగతిన మరమ్మత్తులు చేపట్టి కల్లూరు, తల్లాడ, పెనుబల్లి, వేంసూరు మండలాల ప్రజలకు నీటి సరఫరాను పునరుద్దరించడం పట్ల ఆ శాఖ అధికారులు నాలుగు మండలాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## డాక్టర్లు, వైద్య సిబ్బంది కృషి భేష్

### కామేపల్లి ప్రభుత్వ ఆసుపత్రి లో పెరుగుతున్న ప్రసవాలు





**కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:**

కామేపల్లి ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య క్రమ క్రమంగా పెరుగుతోంది.గతంలో ఈ ఆస్పత్రిలో కాన్పులు చేయించుకోవడానికి వెళ్లాలంటే గర్భిణులు భయపడేవారు.కానీ ప్రభుత్వం ఆసుపత్రిని ఆధునీకరించి అత్యాధునిక పరికరాలతో పాటు మౌలిక వసతులను కల్పించింది.దీంతో డాక్టర్లు నెల్లూరి చందన, జి.శిరీష, వైద్య సిబ్బంది అన్ని రకాల పరీక్షలు చేస్తూ మెరుగైన వైద్యం అందిస్తున్నారు.ఈ నేపథ్యంలో గర్భిణులు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు చేయించుకునేందుకు స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారు.గర్భిణీలకు అవగాహన కల్పించటం, సురక్షితంగా సాధారణ కాన్పులు చేయటం,ప్రభుత్వ ప్రోత్సహకాలు అందించడం తదితర విషయంలో డాక్టర్లు, వైద్య సిబ్బంది చూపుతున్న ప్రత్యేక కృషి,పట్టుదలను మండల ప్రజలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, గర్భిణీలు, వారి కుటుంబీకులు,బంధువులు ప్రశంసిస్తున్నారు.ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని, గర్భిణీలు వేసవిలో ఆరోగ్య విషయంలో అప్రమత్తంగా ఉండాలని,వైద్యశాలలో సాధారణ కాన్పులు చేయించుకోవాలని కోరారు.కాన్పుల విషయంలో నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించి కామేపల్లి పిహెచ్సి ని జిల్లాలోనే ఆదర్శంగా నిలపడమే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్నట్లు డాక్టర్చందన శుక్రవారం స్పష్టం చేశారు.తమ కృషికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.అందరి సహకారం కృషి వల్లనే లక్ష్యం సిద్ధిస్తుందని అన్నారు.వైద్యశాల సమగ్ర అభివృద్ధి,రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడం ధ్యేయంగా పనిచేస్తున్నట్లు తెలిపారు.రోజు రోజు రోజుకు ఎండలు మండిపోతుండటం, వడగాల్పులు వీస్తుండటంతో వడదెబ్బ భారీన పడకుండా ప్రజలు తస్మాత్ జాగ్రత్త అన్నారు.వడదెబ్బ భారీన పడిన వారు వైద్యశాలను సందర్శించి చికిత్స పొందాలని ఆమె కోరారు.

## ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించండి




**కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:**

ఉపాధి హామీ పనిని నిర్వీర్యం చేస్తున్న మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించాలని ప్రజలను ఏఐపికేఎంఎస్ రాష్ట్ర నాయకులు బందెల వెంకయ్య,జిల్లా కార్యదర్శి తిమ్మిడి హనుమంతరావు కోరారు.శుక్రవారం వ్యకాస ఆధ్వర్యంలో కామేపల్లి మండల పరిధిలోని పలు గ్రామాలలో జరుగుతున్న ఉపాధి హామీ పనుల వద్ద కూలీల సమస్యలను నాయకులు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వం కొలతలకు సంబంధం లేకుండా ఉపాధి కూలీలకు రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈమేరకు డిమాండ్లతో కూడిన మెమోరాండంను ఎంపిడివో జి.రవీందర్కు అందజేశారు.ఈ కార్యక్రమంలో మాస్ లైన్ మండల నేత ఎన్ వి రాకేష్,నాయకులు కురాకుల నరసయ్య, కేళోత్ పాపారావు,తేజ నాయక్,చల్లా రాజు,ఎర్రయ్య,సీతారాములు,భిక్షం, శంకర్ పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసి నాయకులు

**కామేపల్లి, మే 3 ప్రభాతవార్త :**

మహబూబాద్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం నాయకులు,కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి అభ్యర్థి బలరాం నాయక్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి,మహబూబాద్ పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ తుమ్మల నాగేశ్వరావు సూచించారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ,ప్రముఖ సీనియర్ అడ్వకేడ్ బోడేపూడి విఠల్ రావు తోపాటు పలువురు నాయకులు శుక్రవారం మహబూబాబాద్ లో మంత్రి తుమ్మలను కలిశారు. పోలింగ్ రోజు వరకు అప్రమత్తంగా ఉండాలని ప్రతి ఒక్కరు ఓటు వేసే విధంగా కృషి చేయాలని కోరారు. .ఈ కార్యక్రమంలో గార్ల మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావూరి వెంకట్రామయ్య, వెంకటరెడ్డి, ఆళ్ళ సాంబశివరావు, బొమ్మిశెట్టి హనుమంతరావు, వై.కృష్ణారెడ్డి, నూర్జహాన్ తో పాటు కామేపల్లి, టేకులపల్లి మండలాలకు నాయకులు పాల్గొన్నారు.

## ఎన్నికల జనరల్ అబ్జర్వర్ ఆకస్మిక తనిఖీలు



**ముదిగొండ, మే 3, ప్రభాతవార్త :**

మండలంలో శుక్రవారం ఉదయం డా॥ సంజయ్ జి కోల్ట్ , ఐఏఎస్ ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు (జనరల్ అబ్జర్వర్) ముదిగొండ మండలంలో ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా మండలంలోని న్యూలక్ష్మీపురం, కమలాపురం, బాణాపురం, వల్లభి, గంధసిరి, వల్లాపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను, వల్లభి గ్రామ సరిహద్దుల్లోని చెక్ పోస్టును తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో పోలింగ్ కేంద్రాలలోని వసతులు (లైటింగ్, త్రాగునీరు, మరుగుదొడ్లు) చెక్ పోస్టు వద్ద వాహనాలు తనిఖీ వివరాలు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల తహాశీల్దార్ వై రామారావు, ఎంపీవో పి సూర్యనారాయణ, రెవిన్యూ ఇన్సిపెక్టర్ ఉషారాణి, ఏఎస్ఐ సాంబశివరావు, సంబంధిత పంచాయితీ కార్యదర్శులు, బిఎల్ఓలు, రెవెన్యూ, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లాలూ నాయక్ మృతి తీరని లోటు



**కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:**

కామేపల్లి మండలం గోవింద్రాల గ్రామానికి చెందిన బానోత్ లాలూ నాయక్ దశ దిన కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి శ్రీ చరణ్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,లింగాల ఎంపిటిసి రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య, షేక్ ఫత్తే మహమ్మద్, ఉపాధ్యక్షులు రెడబోతు గోపి రెడ్డి శుక్రవారం పాల్గొని నివాళులర్పించారు.లాలూ నాయక్ మృతి తీరని లోటు అన్నారు.బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాలోత్ బావు సింగ్, బాసు నాయక్, బిచ్చు నాయక్, వి నోద్, రవి, లాలా గోపి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కనకయ్యను పరామర్శించిన గోపాల్ రెడ్డి



**కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:**

ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య మృతి చెందటంతో టేకులపల్లి మండలం కోయగూడెం గ్రామం వెళ్లి శాసన సభ్యులు కోరం కనకయ్యను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రాంరెడ్డి గోపాల్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు రామ్ రెడ్డి శ్రీ చరణ్, రామ్ రెడ్డి కృష్ణారెడ్డి శుక్రవారం పరామర్శించారు.పుల్లయ్య మృతదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు.పుల్లయ్య మృతి తీరనిలోటు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నరసింహారెడ్డి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, సొసైటీ అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, ఎంపీటీసీ సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, నల్లమోతు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




**నేలకొండపల్లి, ఖమ్మం రూరల్, కూసుమంచి, తిరుమలాయపాలెం**

## ఆర్టిసి బస్టాండ్ తిరిగి పునరుద్ధరణ



**నేలకొండపల్లి, మే 3 ప్రభాతవార్త:**

గత కొంత కాలంగా నిరుపయోగంగా ఉన్న నేలకొండపల్లి ఆర్టిసి బస్టాండ్ను అధికారులు పునరుద్దరించారు. దీంతో శుక్రవారం నేలకొండపల్లి ఆర్టిసి బస్టాండ్లోకి బస్సుల రాకపోకలు సాగించాయి. ఖమ్మం-కోదాడ ప్రధాన రహదారి ప్రక్కన ఉన్న ఇక్కడి ఆర్టిసి బస్టాండ్ పలు కారణాలతో అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రభుత్వం నిర్వాకం వలన నిరుపయోగంగా మారింది. గ్రామానికి చెందిన పలు రాజకీయ పార్టీల నాయకులు సాగించిన పోరాటం ఫలితంగా తిరిగి ఇక్కడి ఆర్టిసి బస్టాండ్ను పునరుద్దరించారు. దీంతో ఖమ్మం నుంచి కోదాడ వైపుకు, కోదాడ నుంచి ఖమ్మం వైపుకు వెళ్ళే ఆర్టిసి బస్సులు రాకపోకలు సాగించాయి. ఇక్కడి ఆర్టిసి బస్టాండ్ను సంభందిత అధికారులు తిరిగి పునరుద్దరణ చేయడం పట్ల వివిద గ్రామాల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## ఘనంగా ఐఎన్టియుసి ఆవిర్బావ దినోత్సవ వేడుకలు



**నేలకొండపల్లి, మే 3 ప్రభాతవార్త:**

నేలకొండపల్లి లోని మండల కాంగ్రేస్ పార్టీ కార్యాలయం నందు శుక్రవారం ఐఎన్టియుసి ఆవిర్బావ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల ఐఎన్టియుసి అధ్యక్షుడు గోపి ఉపేందర్రావు, పట్టణ కమిటి అధ్యక్షుడు మామిడి కృష్ణ, కార్యదర్శి కొండ ఉపేందర్ ఆధ్వర్యంలో కేక్ కట్చేసి అందరికి పంపిణీ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య, మాజీ సర్పంచ్ మామిడి వెంకన్న, మండల బిసిసెల్ అధ్యక్షుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు, గాంధీపదం మాజీ అధ్యక్షుడు రెడ్డిమళ్ళ బాబురెడ్డి, సోషల్ మీడియా కోఆర్డినేటర్ పగిడికత్తుల సుదర్శన్, మధు, రాజు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పుల్లయ్య మృతదేహానికి నివాళులర్పించిన బోడేపూడి

**కామేపల్లి, మే 3 ప్రభాతవార్త:**



ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి కోరం పుల్లయ్య మృతి చెందడంతో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రముఖ సీనియర్ అడ్వకేట్ బోడేపూడి విఠల్ రావు శుక్రవారం టేకులపల్లి మండలం కొయగూడెం వెళ్లి మృత దేహాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు.ఎమ్మెల్యే కనకయ్య కుటుంబ సభ్యులను ఓదార్చరు.ఆయన తోపాటు పలువురు కామేపల్లి, గార్ల మండలాలకు చెందిన నాయకులు ఉన్నారు.

## ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకోవాలి

**కార్పొరేషన్, మే3, ప్రభాతవార్త:**
ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్క సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఆదర్శ్‌సురభి శుక్రవారం ఖమ్మం పార్లమెంట్ పరిధిలోని ఖమ్మంనగర పాలక సంస్థ కార్యాలయంలో వారు తెలిపారు. ఎన్నికల విధులు నిర్వహించే ప్రతి ఒక్క సిబ్బంది తన ఓటును ఉపయోగించుకొని, అందరూ ఉద్యోగులు కూడా తమ యొక్క ఓటుహక్కును ఉపయోగించుకోవాలని తెలిపారు. అయితే ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిననటువంటి ఫోటో తీసుకొండి ట్యాగ్ వేయండి అనే సెల్ఫీస్టాండ్‌లో సెల్ఫీ దిగడం జరిగింది. ఇలా ప్రతి ఒక్కరు ఓటు వేసిన తర్వాత ఫోటో తీసుకొని ఫోస్ట్ సెల్ఫీ టాకింగ్ కలెక్టర్ ఖమ్మంకి ట్యాగ్ చేయండి అని తెలిపారు. ఈనెల 13వతారీఖున జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో తమ యొక్క ఓటు హక్కును ఖమ్మం నియోజకవర్గం ప్రజలందరూ తప్పక వినియోగించుకోవాలని ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్‌సురభి అన్నారు. ప్రజలందరూ ఓటు హక్కును వినియోగించుకున్న తర్వాత మీ దగ్గరలో ఏర్పాటు చేసినటువంటి సెల్ఫీస్టాండ్స్ దగ్గర మీరు ఓటు వేసిన తర్వాత సెల్ఫీ తీసుకొని ఖమ్మం కలెక్టర్‌కు ట్యాగ్ చేసి ప్రైజ్‌మనీని గెలుచుకోవాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిన్న పెద్ద




అందరూ పాల్గొని తమ యొక్క ఓటు హక్కును వినియోగించుకొని ఫోటో కలెక్టర్‌కు ట్యాగ్ చేయాలని చెప్పడం జరిగింది.

# కాంగ్రెస్‌లో చేరిన మేయర్

**కకావికలమవుతున్న బిఆర్ఎస్**

**29కు చేరిన కాంగ్రెస్ బలం**




**ఖమ్మం బ్యూరో, మే3, ప్రభాతవార్త:**
బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరారు. శుక్రవారం ఖమ్మంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో చేరుతున్నట్లు మేయర్‌తో పాటు కార్పొరేటర్లు రాంపూడి సరిత, కొత్తపల్లి నీరజలు ప్రకటించారు. కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందని అలాగే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అద్వర్యంలో జిల్లా అభివృద్ధిలో దూసుకుపోతున్నందున తాము పార్టీని వీడి కాంగ్రెస్‌పార్టీలో చేరుతున్నట్లు వారు ప్రకటించారు. ఈ సందర్భంగా విలేకర్ల సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ బీఆర్ఎస్ అభివృద్ధినిరోదక పార్టీ అని పార్లమెంట్ అనంతరం ఆ పార్టీ ఉండబోదని జోస్యం చెప్పారు. జిల్లా అభివృద్ధిని కోరుకునే ప్రతి ఒక్కరు కాంగ్రెస్‌పార్టీకి మద్దతు ఇచ్చి రానున్నపార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్ధిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ పూర్తి : కలెక్టర్ ప్రియాంక ఆల



**కొత్తగూడెం కలెక్టరేట్, మే3 – ప్రభాతవార్త:**
జిల్లాకు కేటాయించిన బ్యాలెట్ యూనిట్‌ల ర్యాండమైజేషన్ పూర్తి అయిందని జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల ప్రకటించారు. జిల్లాకు కేటాయించిన 1931 బ్యాలెట్ యూనిట్లను కొత్తగూడెం ఆర్డీవో కార్యాయలంలో రాజకీయ పార్టీల నాయకుల సమక్షంలో ర్యాండమైజేషన్ చేశామన్నారు. నియోజకవర్గాల వారిగా పినపాకకు 312, ఇల్లెందు 302, కొత్తగూడెం 632, అశ్వరావుపేట 460, భద్రాచలం 225 బ్యాలెట్ యూనిట్లను కేటాయించినట్లు పేర్కోన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డీవో మధు, తహాసిల్దార్ పుల్లయ్య, ఎలక్షన్ డిప్యూటి తహసిల్దార్ రంగాప్రసాద్, ఎలక్షన్ సిబ్బంది నవీన్, వివిధ పార్టీల నాయకులు భాజపా నోముల రమేశ్, కాంగ్రెస్ లక్ష్మన్ అగర్వాల్, ఆప్ భాస్కర్ తదితరులు పాల్గోన్నారు.



**పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకోవాలిః కలెక్టర్ ప్రియాంక ఆల**
పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుదారులు వారి నియోజకవర్గ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్‌లలో వారి ఓటుహక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ ప్రియాంక ఆల సూచించారు. ఈనెల 4 నుంచి 6తేదీల్లో ఉదయం 9 నుంచి సాయంత్రం 6 గంటల సమయాల్లో ఓటుహక్కును వినియోగించుకోవచ్చన్నారు. పినపాకలో ఇందిరా క్రాంతి పథకం (మణుగూరు తహసిల్దార్ కార్యాలయం పక్కన), ఇల్లెందు తహసిల్దార్ కార్యాలయం, కొత్తగూడెం రెవిన్యూ డివిజనల్ (ఆర్డీవో) కార్యాలయం, అశ్వరావుపేట వ్యవసాయ కళాశాలలో, భద్రాచలం రెవిన్యూ డివిజినల్ కార్యాలయంలో ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న వారు 4696 మంది ఉన్నట్లు తెలిపారు.

## నేరాల నియంత్రణకు నిఘా వ్యవస్థను మరింత పటిష్టం

**పోలీస్ కమీషనర్ సునీల్‌దత్**



**క్రైం,ఖమ్మం, మే 3, ప్రభాతవార్త:**
నేరాల నియంత్రణకు పోలీస్,పెట్రోలింగ్,నిఘా వ్యవస్థను మరింత పటిష్ట పరచాలని పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ అన్నారు.శుక్రవారం పోలీస్ కమీషనర్ కార్యాలయంలో వైరా డివిజన్ పోలీస్ అధికారులతో జరిగిన నేర సమీక్ష సమావేశంలో పోలీస్ స్టేషన్ల వారిగా నమోదైన గ్రేవ్, నాన్‌గ్రేవ్ కేసులలో చేసిన దర్యాప్తు, విచారణ స్థితిగతులు,పెండింగ్ కేసుల పురోగతిపై పోలీస్ కమీషనర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ బాదితులకు న్యాయం జరగాలంటే కేసుల దర్యాప్తులో క్యాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ వుండాలని, నేరం జరిగాక ఘటనా స్థల పరిశీలన, సాక్ష్యాదారాలు సేకరణ, కేసు నమోదు, నిందితుల ఆరెస్టు, దర్యాప్తు, చార్జిషీటు దాఖలు, కోర్టు ట్రయిల్స్ వరకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రణాళిక బద్దంగా ముందుకు వెళ్లాలని దిశా నిర్దేశం చేశారు. దొంగతనాల నియంత్రణ, చోరి సోత్తు, రికవరీ, పాత నేరస్తుల కదలికలపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. గ్రామాల్లో, పట్టణాల్లో పోలీస్ పెట్రోలింగ్ ముమ్మరం చేస్తూ, రాత్రి గస్తీ పెంచాలన్నారు. అదే విధంగా బస్టాండ్లలో ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలు విజబుల్ పోలీసింగ్ అమలు చేయాలని సూచించారు. బహిరంగ మద్యపానం, పబ్లిక్ న్యూసెన్స్, రాష్ డ్రైవింగ్, రాత్రి సమయాల్లో సమయానికి మంచి షాపులు తెరవడం వంటి వారిపై సిటీ పోలీస్ యాక్టు అమలు చేసి కోర్టులో హాజరు పరచాలని పోలీసు అధికారులకు ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శించి సైబర్ నేరాలు,సిసి కెమోరాల ఉపయోగం, మత్తు పదార్ధాల వలన కలిగే అనార్ధాల ఆర్ధిక పరమైన మోసాలపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాలు వేగాన్ని నియంత్రించడానికి రోడ్డుపై బారిగెట్స్,కోన్స్‌లను ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, వాహనాల తనిఖీలు నిర్వహించాలని అధికారులకు సూచించారు.లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సరిహద్దు రాష్ట్రాల మీదుగా వచ్చే గంజాయి, నగదు, మద్యం అక్రమ రవాణాను నియంత్రించాలని అన్నారు. చెక్‌పోస్టులను విధిగా తనిఖీ చేయాలని, అదే విధంగా గత ఎన్నికల్లో జరిగిన నేరాలను సమీక్షించి ఆయా ప్రాంతాల్లో మరోసారి పునరావృత్తం కాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైరా ఏసిపి రహెమాన్, సిసిఆర్పీ, ఏసిపి సాంబరాజు, సిఐలు సాగర్, మధు,ఎస్సైలు పాల్గొన్నారు.

# సరైన గుర్తింపు లేకనే...

**కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి చేరనున్న ముగ్గురు కౌన్సిలర్లు.?**

**మూడు వేల మంది అనుచరులతో ఈ నెల 5న భారీగా చేరేందుకు రంగం సిద్ధం**

**కాంగ్రెస్ నాయకుల తీరు నచ్చకనే గులాబి గూటికి...**

**కొత్తగూడెం, మే 3 – ప్రభాతవార్త:**
"ప్రస్తుతం అధికారం పార్టీలో ఉంటే ఏదో ఒక హోదా వస్తుంది... మంచి గుర్తింపు ఉంటుంది.. తమకు రాజీకయ భవిష్యత్తు బాగా ఉంటుందని భావించి పార్టీలు మారిన నాయకులకు ఇప్పుడు చుక్కెదురవుతోంది... ఎందుకంటే ఎన్నో ఆలోచనలు, ఆశలు, ఇతరుల ప్రేరేపణలతో పార్టీలు మారిన వారంతా ఎందుకు పార్టీలు మారాం రా బాబోయ్.. ఉన్న పార్టీలో ఉన్నా సరిపోయేది... పెనం మీద నుంచి పొయ్యిలో పడ్డట్టు అయింది తమ పరిస్థితి అంటూ మనోవేదన చెందుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ పార్టీలో నుంచి కాంగ్రెస్ గూటికి చేరిన కొత్తగూడెం మున్సిపాలిటీకి చెందిన ముగ్గురు కౌన్సిలర్లు హస్తం పార్టీలో ఉండలేక... తమకు తగిన గుర్తింపు ఇవ్వడం లేదని, పార్టీలు మారామని మరీ చులకనగా చూస్తున్నారని, తాజాగా హస్తంలోకి భారీగా వలసలు రావడంతో ఆ పార్టీ నాయకులు చులకనగా చూస్తున్నారంటూ కౌన్సిలర్లు మళ్లీ గులాబీ గూటికి చేరేందుకు రంగం సిద్దం చేసుకున్నట్లు తెలుస్తోంది. దాదాపు పార్టీ మారేందుకు అంతా సిద్ధమైందని, ఈనెల 5వ తేదీన లాంఛనంగా పార్టీలో చేరనున్నట్లు చెప్పకనే చెప్తున్నారు.

### సరైన గుర్తింపు లేకనే...

ప్రస్తుతం ఏ పార్టీలో చూసినా ఇతర పార్టీల నుంచి వలసలు వచ్చినా వారే ఎక్కువగా కనపడారు. పార్టీ పుట్టినప్పటి నుంచి అందులో ఉండి పనిచేసిన వారు ఒక్కరూ లేరనే చెప్పాలి. ఎన్నికల సమయంలో, లేదా పార్టీకి మంచి గుర్తింపు ఉన్న సమయంలో ఇతర పార్టీలను వీడి ఆ పార్టీ గూటికి చేరడం పరిపాటిగా మారింది. అయితే అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలోకి పార్లమెంట్ ఎన్నికల నేపద్యంలో భారీగా చేరికలు జరగడంతో పార్టీలు మారిన వారికి తగిన గుర్తింపు ఇవ్వడం లేదని పార్టీలో చేరిన నాయకులు, కౌన్సిలర్లు పెదవి విరుస్తున్నారు. నాయకుల తీరుపై అసహనం వ్యక్తం



చేస్తున్నారు. వారు కూడా ఒకప్పుడు పార్టీలు మారినవారేనని, ఇప్పుడు తాము పార్టీలు మారితే ఎందుకు ఇలా చేస్తున్నారని, పార్టీలో సీనియర్ నాయకులకు మంచి గుర్తింపు ఇవ్వకుండా, ఇతర పార్టీల నుంచి ఇప్పుడిప్పుడు పార్టీలో చేరుతున్న వారిని అందలం ఎక్కిస్తున్నారని, సభలు, సమావేశాల్లో సభా వేదికలపై తగిన గుర్తింపు ఇవ్వడం సరికాదంటున్నారు. నాయకుల తీరుపై విస్తు చెందిన ముగ్గురు కౌన్సిలర్లు పార్టీ మారనున్నట్లు స్పష్టమైంది. ఎంపీ వద్దిరాజు సమక్షంలో ఈ నెల 5వ తేదీన భారీ ఎత్తున బీఆర్ఎస్‌లో చేరనున్నట్లు వార్తలు వినవస్తున్నాయి.

### కాంగ్రెస్ నాయకుల తీరు నచ్చకనే గులాబి గూటికి...

అధికారంలో ఉన్నాం కదా.. ఏం చేసినా చెల్లుతుందని అనుకుంటున్నారో ఏమో కానీ ఆ పార్టీ నాయకుల తీరుపై ఇప్పటికే జిల్లాలో అసమ్మతి వర్గం బయల్దేరింది. అందులో ఉన్న సీనియర్ నాయకులనే పక్కనపెట్టి కొత్త వారికి ప్రాధాన్యత ఇస్తుండటంతో కార్యకర్తలు ఒకింత అసహనం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఇటీవల పార్టీలో చేరిన ముగ్గురు కౌన్సిలర్లు నాయకుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ మరలా బీఆర్ఎస్‌లో చేరేందుకు సిద్దమయ్యారు. తమతో పాటు సుమారు 3 వేల మంది అనుచరులతో కలిసి పార్టీ మారనుండటంతో కొత్తగూడెంలో కాంగ్రెస్ పార్టీకి షాక్ తగలనుందని పలువురు చెప్తున్నారు. కౌన్సిలర్లు బీఆర్ఎస్‌లో చేరితే మాత్రం వారి వెంటే అసహనంతో ఉన్న కార్యకర్తలు, చోటా మోటా నాయకులు కూడా బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలు కూడా లేకపోలేదు. ఏది ఏమైనా కానీ పార్లమెంట్ ఎన్నికల పుణ్యామా అని జిల్లాలో పార్టీల ఫిరాయింపులు, జంపింగ్‌లు, చేరికలు ఇప్పుడు చర్చనీయాంశమైంది.